SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS.

303997

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్‌తో వ్యంగ్య చిత్రాలతో కథా సిరీ వార్తలతో తెలుపనున్నది
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం
(ఆదివారపు సంచికతోనూ)

	విజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	64—50	73—00
అర్ధ సంవత్సరం	32—25	36—50
3 నెలల చందా	16—50	18—25
నెల చందా	5—50	6—25

ఉదయం *** విజయవాడ శనివారం 25—3—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 349 8 పుటలు వెల 16 పైసలు న్యూఢిల్లీ-బొంబాయి 2 పైసలు మొత్తం 18 పైసలు

పారిశ్రామికాభివృద్ధివిషయంలో రాయలసీమపట్ల చిన్నచూపు

శాసనమండలిలో శ్రీ నివర్తి విమర్శ

పారిశ్రామిక విధానం ప్రాంతీయ అసమానత తొలగించేట్లు ఉండాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 24 :

రాష్ట్రంలో పారిశ్రామిక విధానం నురీంత ప్రయోజనకరంగా ఉండాలని పారిశ్రామికాభివృద్ధి ఒక కనుపడ్డతిలో జరగడం లేదనీ శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య నేడు శాసన మండలిలో పేర్కొన్నారు.

ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నరు శ్రీ దేశాయ్‌కి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ముఖ్యంగా రాయలసీమ విషయం బాగా విస్మరింపబడిందని చెప్పారు.

కోస్తా ప్రాంతంలో విశాఖపట్టణం చుట్టూను తెలంగాణాలో హైదరాబాద్ చుట్టూను పరిశ్రమలు నెలకొల్పుతున్నారే గాని రాయలసీమలో పరిశ్రమలను ఆకర్షించడానికి జరిగిన కృషి ఏమిటని శ్రీ వెంకటసుబ్బయ్య ప్రశ్నించారు. ప్రభుత్వ పారిశ్రామిక విధానం ప్రాంతీయ అసమానత్వాన్ని తొలగించేదిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

సామాన్య ప్రజానీకాన్ని బీమామూలను శ్రేస్తూ దేశంలో విలయతాండవం చెస్తున్న నిరుద్యోగ సమస్యను గూర్చి గవర్నరు ప్రసంగంలో ప్రస్తావనయే లేకపోవటం పట్ల నేడు శాసనమండలిలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య విచారం వ్యక్తపరిచారు.

గ్రామాలలోను పట్టణాలలోను విద్యావంతులయిన లక్షలాది యువకులు ప్రభుకు తెరువు లేక అత్యంత హీన స్థితిని ఎదుర్కొంటున్నారని శ్రీ వెంకటసుబ్బయ్య చెప్పారు. ముఖ్యంగా ఇంజనీర్ల స్థితి దారుణంగా ఉందని అన్నారు.

వెనుకబడిన తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కొరకు ఆ ప్రాంతం సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వము సంతృప్తికర అమలు మాత్రం చాలా మందకొడిగా ఉందని ఆయన ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. పరదరాజస్వామి ప్రాజెక్టు, పులివెందల కాలువ పథకం సత్వరమే చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు బహుళార్థ సాధక పథకం కావాలని ఆయన కోరారు. పరిపాలనలో వృథా ఖర్చు తగ్గించాలని శ్రీ వెంకటసుబ్బయ్య సూచించారు. భూపంస్కరణలు సత్వరంగా అమలు జరిపి ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో చూపాలని ఆయన కోరారు. ఏ పక్షంలో అది పార్టీకే దెబ్బ అని ఆయన హెచ్చరించారు.

శ్రీ ఆబు యూసుఫ్ (కాం.) ధన్యవాద తీర్మానాన్ని బలపరుస్తూ పేదరికం తొలగిస్తామని, ఎన్నికలలో చేసిన వాగ్దానాలు అమలు జరుపకపోతే ప్రజలలో నిరాశ, నిస్పృహ నిర్వదతాయని చెప్పారు.

శ్రీ డి. ఎన్. పి. రెడ్డి (జ. సం.) కాంగ్రెసుపార్టీ ఇటీవల ఎన్నికలలో డబ్బు దొంగ నోట్లు, అధికార దుర్వినియోగంలో గెలిచిందని ఆరోపణ చేశారు.

శ్రీ కె. లోకయ్య (కాం.) వైవేలి విద్యుచ్ఛక్తిలో ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన భాగం కొరకు రాష్ట్రప్రభుత్వం గట్టిగా అడగాలని సూచించారు.

శ్రీ వై. సి. రంగారెడ్డి (జ. సం.) రాష్ట్రములో బియ్యం కుంభకోణం గురించి వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం ఖండించగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ ఆ కుంభకోణం జరిగినట్లు అంగీకరించారన్నారు.

బంగ్లాదేశ్‌కు రు 26.25 కోట్లు అమెరికా సహాయం

ఐక్యరాజ్యసమితి, మార్చి 24 : బంగ్లాదేశ్‌కు రొక్కరూపేణా 26.25 కోట్ల రూపాయం (350 లక్షల డాలర్లు) సహాయాన్ని ఆందజేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది.

అమెరికా రాయబారి శ్రీ జార్జిబుష్ అధ్యక్షత సమితిలోను, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఉపనిర్వహణాధికారి శ్రీ విలియమ్స్‌వాషింగ్టన్‌లోను ఈ విషయాన్ని వెల్లడించారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్డ్‌హెయిం బంగ్లాదేశ్‌కు సహాయ పథకంపేరిగా సభ్యదేశాలను ఫిబ్రవరి 15న చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని అమెరికా అందజేస్తున్న సహాయం పరిమాణం దీనితో 950 లక్షల డాలర్లకు పెరిగింది.

భారత ఉపఖండంలో సహాయ కార్యక్రమాల నిర్వహణకోసం ఖర్చుపెట్టడానికి అమెరికన్ కాంగ్రెస్ ఇటీవల అనుమతిచ్చిన 20 కోట్ల డాలర్లలో భాగంగా ఇప్పుడు 3.5 కోట్ల డాలర్లు మొత్తాన్ని అమెరికా బంగ్లాదేశ్‌కు ఇస్తున్నట్లు శ్రీ విలియమ్స్ తెలిపారు.

బంగ్లాదేశ్ అవసరాల గురించి సమితి ప్రత్యేక బృందం జరుపుతున్న సర్వేపూర్తి కాగానే మరి కొంత మొత్తాన్ని సహాయంగా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

9.50 కోట్ల డాలర్ల మొత్తంలో 65 లక్షల డాలర్లను ఆహార పదార్థాల రూపంలోను, 2 కోట్ల డాలర్లను శాక సూపాలు రూపంలోను 353 లక్షల డాలర్లను లొక్కాం రూపంలోను ఇస్తారు.

సమితిలోని అమెరికా రాయబారి శ్రీబుష్ అసాధారణమయినరీతిలో పత్రికా గోష్ఠిని ఏర్పాటు చేసి అమెరికా వైఖరాన్ని ప్రకటించారు.



శ్రీ తోట రామస్వామి

మండలి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే సూచన

హైదరాబాద్, మార్చి 24 : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులుగా శ్రీ తోట రామస్వామి రేపు ఏకగ్రీవంగా ఎన్నిక అవుతారు.

మాజీ మంత్రి శ్రీ రామస్వామి పేరును అధ్యక్ష పదవికి ప్రతిపాదిస్తూ శ్రీ తోట పాండవన్యం, శ్రీ అప్పికట్ల లోపన్, శ్రీ మంటా కృష్ణమూర్తి, శ్రీ కలపాల సూర్యప్రకాశరావు అభ్యర్థి పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ పక్షం అభ్యర్థిగా శ్రీ రామస్వామి పేరును ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇవాళ నిర్ణయించారు.

శ్రీ పిడతల రంగారెడ్డి గిద్దలూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయి, శాసన మండలి అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చివేయడంవల్ల ఈ ఖాళీ ఏర్పడింది. ఎన్నికోద్యోగి శ్రీ ఎ. శంకర్‌రెడ్డి ఎదుట ఇవాళ సాయంత్రం ఈ అభ్యర్థి పత్రాలు దాఖలు అయ్యాయి.

రేపు శాసన మండలిలో ప్రశ్నోత్తరాల అనంతరం ఉపాధ్యక్షులు శ్రీ ముకుందరావు శ్రీ రామస్వామి అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు.

శ్రీ రామస్వామిని ఇవాళ సాయంత్రం అనేకమంది అభినందించి, పుష్పమాలలు సమర్పించారు. శ్రీ రామస్వామి 1964 నుంచి రాష్ట్ర మంత్రిగా పని చేస్తున్నారు. శాసన మండలి నాయకుడుగా కూడా వున్న శ్రీ రామస్వామికి ఈ మంత్రివర్గంలో స్థానం లభించలేదు కాని శాసన మండలి అధ్యక్ష పదవి లభించింది.

రాష్ట్రంలో ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి దశలవారీ పథకం

శాసనమండలిలో బి.వి. ప్రకటన: బందరు—రేపల్లె రైలు మార్గం నిర్మాణం ప్రతిపాదన లేదని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 : బందరు—రేపల్లెను కలుపుతూ రైలుమార్గం నిర్మాణానికి 50 కోట్ల రూపాయల దాకా ఖర్చు అవుతుంది గనుక, ఈ ప్రతిపాదన ప్రభుత్వానికి లేదని ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ జె. యజ్ఞనారాయణకు తెలియజేశారు.

శ్రీ పి. భుజంగరావు ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సమాధానమిస్తూ కర్నూలు జిల్లాలోని దోణాచలం పట్టణం గుండా పోయే రైలుమార్గాలు రెండు కలవని చెప్పారు. ఆ ప్రాంతం ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు బైపాస్ మార్గాలను నిర్మించే విషయం తాను చెప్పలేనని అన్నారు.

ఆమంజూరి ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి సమాధానమిస్తూ రాష్ట్రంలో ఆవసరమైనచోట ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి దశలవారీగా కార్యక్రమము కలదు కాని అది పంచవర్ష ప్రణాళిక లేక 15 సంవత్సరాలు పట్టే కార్యక్రమమా ? అన్న విషయం తాను చెప్పలేనని అన్నారు.

భారత, దక్షిణ వియత్నాంల సంబంధాలు క్షీణించే అవకాశం

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలోని భారత ప్రతినిధివర్గం పట్ల సైగాన్ ప్రభుత్వ వైఖరి : స్వరన్‌సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 24:

అంతర్జాతీయ పరిశీలక సంఘంలోని భారత ప్రతినిధుల పట్ల దక్షిణ వియత్నాం అనుసరిస్తున్న ఒత్తిడి, వివక్షతా వైఖరి పట్ల ఆ దేశంతో మన దౌత్య సంబంధాలు బాగా దెబ్బతినగలవని విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ దత్తాత్రేయ్ పటేల్ అడిగిన ప్రశ్నకు శ్రీ స్వరన్‌సింగ్ జవాబిస్తూ, ఉత్తర వియత్నాంలో ప్రభుత్వం మన్నికగా ఉన్నదనీ, ఆదేశంలోని యదార్థ పరిస్థితి దృష్ట్యాను భారతదేశ జాతీయ ప్రయోజనాల దృష్ట్యాను హనోయ్ ఉత్తర వియత్నాంలోని దయ్యత్య కార్యాలయం హెూదా పెంచాలని భారత ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పారు.

శ్రీ కె. సి. పాండా ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం కేంద్ర కార్యాలయాన్ని సైగాన్ నుంచి హనోయ్‌కి మార్చాలన్న ప్రతిపాదన కూడా ప్రభుత్వం ముందు ఉన్నదనీ, అయితే ఈ విషయంలో మనం ఖరారు అభిప్రాయానికి రాలేదనీ చెప్పారు. ఈ సంఘంలోని ఇతర సభ్యదేశాలు—పోలండు, కెనడాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామనీ, 1954 జెనీవా ఒప్పందం సహాధ్యక్ష దేశాలైన బ్రిటన్, రష్యాలతో కూడా సంప్రదించవలసిన అవసరం ఉండవచ్చునని చెప్పారు.

శ్రీ ప్రణాబ్‌కుమార్ ముఖర్జీ ప్రశ్న వేస్తూ, సైగాన్ ప్రభుత్వం తీసుకుంటున్న భారత వ్యతిరేక చర్యల దృష్ట్యా, దక్షిణ వియత్నాంలోని తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించే విషయాన్ని భారతదేశం పరిశీలిస్తుందా అని అడిగారు. ఈ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఇప్పుడు కాదన్నారు.

దక్షిణ వియత్నాం వైఖరిని శ్రీ స్వరన్ సింగ్ వివరిస్తూ, హనోయ్ సోవియట్ భారత దయ్యత్య ప్రతినిధి హెూదా పెంచడం పట్ల దక్షిణ వియత్నాం విరసన తెలియజేయడమేగాక, భారతదేశంపై ఒత్తిడి తీసుకువచ్చే ఉద్దేశ్యంతో అనేక భారత వ్యతిరేక ప్రదర్శనలు జరగడానికి అవకాశం ఇచ్చిందనీ, సైగాన్‌లోని అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలోని భారత ప్రతినిధుల పట్ల విపక్షత చూపుతున్నదనీ చెప్పారు. అయితే ఇలాంటి ఎత్తుగడలవల్ల ప్రయోజనమేమీ ఉండదనీ, ఉభయదేశాల మధ్య సంబంధాలు చెడిపోవడం వల్ల బాగా దెబ్బతినగలవనీ కూడా చెప్పారు.

మనదేశంపై చైనా దాడి సమయంలోను, కాశ్మీరు విషయం పట్టనపు ఉత్తర వియత్నాం భారత వ్యతిరేక విధానాలను తీసుకున్నదని శ్రీ వల్లభాయ్ పటేల్, డాక్టర్ భాయ్ మహావీర్ అడుగగా, 1962లో ఉత్తర వియత్నాం ఒక విధమైన వైఖరిని అవలంబించిందనీ, కాని ఇప్పుడు ఆ దేశం లోని దయ్యత్య ప్రతినిధి హెూదాను మనం పెంచామనీ, ప్రస్తుత పరిస్థితికి, 1962 లోని సంఘటనలకు ముడిపెట్టరాదనీ మంత్రి జవాబు చెప్పారు. ఉత్తర వియత్నాం వైఖరి ఉత్తర వియత్నాంలో విధానాలు ఒకటిగా ఉన్న సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.

ఉత్తర వియత్నాంలో ఒకే ఒక ప్రభుత్వం ఉన్నదనీ ఆ దేశంలో ఆ ప్రభుత్వ అధికారాన్ని గురించి వివాదం లేదనీ, కాని దక్షిణ వియత్నాం విషయంలో ఇంత స్పష్టంగా చెప్పలేమనీ, రెండు వియత్నాం దేశాలతోను చర్చలు జరుపుతున్న అమెరికా సైతం పారిస్ చర్చలలో విప్లవ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం ఉండాలన్న విషయాన్ని

(మిగతా 4 వ పేజీలో)

విజయవాడ మద్రాసు రైల్వే విద్యుద్దీకరణ

ప్రధాన కార్యాలయం విజయవాడలోనే ఏర్పాటు

విజయవాడ, మార్చి 24 : దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ పాగించిన అంకోళన ఆంధ్రకు చెందిన పార్లమెంట్ సభ్యులు రైల్వేమంత్రితో మాట్లాడిన ఫలితంగా విజయవాడ—మద్రాసు రైలుమార్గం విద్యుదీకరణ ప్రాజెక్టు ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలో వెంకట్రాలదానికి రైల్వేబోర్డు ఆంగీకరించిందని, అందువల్ల సంఘం ప్రారంభించిన రిలే నిరాహారదీక్షలు నేట సాయంత్రం 5—30 గంటలకు విరమించబడినవని మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీ సహదేవ్. శ్రీహరిరావు తెలియజేశారు.

వంశధార ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం

ఇంతవరకు రు 150 లక్షలు వ్యయం : ఈ ఏడు 100 లక్షలు ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 : వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి ఇంత వరకు 150 లక్షల రూపాయిం ఖర్చు అయిందని, ఈ ఏడు మరో 100 లక్షల రుపాయిల ఖర్చు పెడుతున్నామని మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి నేడు శాసన మండలిలో తెలిపారు.

శ్రీ జి. ఆచ్యుతరామరాజు ప్రశ్నకు భారీ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ పి. నర్సారెడ్డి సమాధానమిస్తూ, వంశధార ప్రాజెక్టును బ్రాంచ్ వంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం పిఫార్సు చేసిందని తెలిపారు. వంశధార ప్రాజెక్టు ప్రథమ దశకు 864 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని, రెండవ దశకు 1336 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయబడిందని, 1971—72లో వంశధార ప్రాజెక్టుకు 100 లక్షల రూపాయల కేటాయించబడినదని, ప్రథమ దశ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, ఈ పథకానికి ప్రణాళిక సంఘం సాంకేతికపరమైన అనుమతి ఇచ్చిందని, ప్రస్తుతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నదని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 150 లక్షల రూపాయలు ఖర్చు పెట్టిందని, ఈ ఏడు మరి 100 లక్షల రూపాయలు ఖర్చు పెట్టనున్నదని చెప్పారు.

కేంద్రం సహాయాన్ని గురించి ప్రశ్నించగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని అందుకోసం ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.

భూమిశిస్తు సమస్య

శ్రీ కృష్ణారావు ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానమిస్తూ, రాష్ట్రంలో భూమి శిస్తు రద్దు చేసే ప్రతిపాదన లేదని చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ దేశంలో అమలులో ఉన్న వివిధ పద్ధతులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఏ పద్ధతి అయినా బాగున్నట్లు కనిపిస్తే, దానిని అమలు జరిపే విషయం ప్రభుత్వం పరిశీలించి గలదని చెప్పారు.

అణువిద్యుత్ కేంద్రం

శ్రీ ఆచ్యుత రామరాజు ప్రశ్నకు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీమతి బి. జయప్రద సమాధానమిస్తూ, వైవేలి విద్యుత్ కేంద్రం నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి నుంచి రాష్ట్రానికి తగిన వాటా కోసం కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రతిస్తున్నదనీ, కేంద్రం నుంచి సమాధానం రావలసి ఉందని చెప్పారు. రాష్ట్రంలో అణు విద్యుత్ కేంద్రం స్థాపన సమస్య కేంద్రం పరిశీలనలో కలదనీ కూడా ఆమె అన్నారు.

శ్రీశైలం సమీపంలోని సోమశిల వద్ద అణు విద్యుత్ కేంద్రం నెలకొల్పాలని కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిందని 1962లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్థలనిర్ణయ సంఘం ఈ ప్రతిపాదనను

(మిగతా 2 వ పేజీలో)

సంక్షోభాన్ని తట్టుకుని నిలబడిన ఆర్థిక వ్యవస్థ

లోక్‌సభలో మంత్రి గనేష్ వివరణ : మార్క్సిస్టుల వ్యాఖ్య భ్రమలతో కూడినదని విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 24 : యుద్ధంవల్ల, శరణార్థులవల్ల, అమితభారం మీద పడినప్పటికీ హెచ్చుపద్దులలో లోటుబాటు ద్రవ్య విధానం అనుసరించబడినప్పటికీ బంగ్లాదేశ్ సంక్షోభం నుంచి భారత ఆర్థిక వ్యవస్థ తట్టుకుని బయట పడగలిగిందని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ జె. ఆర్. గనేష్ నేడు పేర్కొన్నారు.

సాధారణ బడ్జెట్‌పై లోక్‌సభ చర్చలో జోక్యం చేసుకుంటూ, దేశం ఆర్థికంగా దివాళా తీసే స్థితిలో పున్నదని మార్క్సిస్టు పార్టీ చేసిన వ్యాఖ్యను ఆయన ఖండించారు.

సంక్షోభాన్ని తట్టుకుని ముందుకు పోగలానికి గడచిన సంవత్సరాలలో ఆర్థిక వ్యవస్థకు సమకూర్చిన శక్తి కారణంగా ఈ సంక్షోభం కాలాన్ని ఎదుర్కొని ఆర్థిక వ్యవస్థ బయట పడగలిగిందని శ్రీ గనేష్ అన్నారు. 80 లక్షల టన్నుల అహారధాన్యాలు ప్రభుత్వం అదీవంలో పున్నవనీ, లోటుబాటు ద్రవ్య విధానం సమంజసమైన పరిమితులలో పుంచబడిందని, ఈ స్థితిలో దేశం మానవ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశిస్తున్నదని ఆయన వివరించారు.

ప్రజలలో నిరాశతోపాటు అసంతృప్తి ప్రబలి పున్నదని, విశ్లేషణకి దేశం అసమైన స్థితిలో పున్నదని అనుకోవడంవల్ల మార్క్సిస్టు పార్టీ తమ వ్యాఖ్యను చేసిందని శ్రీ గనేష్ అన్నారు.

కాని గడచిన కొద్ది సంవత్సరాలలో జరిగిన సంఘటనలు ముఖ్యంగా మధ్యంతర ఎన్నికలు, శాసన సభలకు జరిగిన ఎన్నికలు దేశంలో సుస్థిరత ప్రదర్శిస్తున్నట్లు ఋజువు చేశాయని శ్రీ గనేష్ చెప్పారు.

(మిగతా 2 వ పేజీలో)

ఇండో-చైనా నుంచి అమెరికా సేనల పూర్తి ఉపసంహరణ : చైనా విజ్ఞప్తి

పెకింగ్, మార్చి 24 : ఇండో—చైనా నుంచి అమెరికా తన సేనలను పూర్తిగా, బేషరతుగా ఉపసంహరించుకోవాలని చైనా ప్రధాని చౌ ఎన్ లై నేడు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

పదవీచ్యుతుడయిన కంబోడియా నాయకుడు ప్రిన్స్‌సిహనౌక్ చేసిన విందులో చౌఎన్‌లై ప్రసంగించారు.

పెకింగ్‌లో తన ప్రవాస ప్రభుత్వ ఆవతరణ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రిన్స్ సిహనౌక్ ఈ విందు చేశారు. చైనా తనకు మద్దతు ఇస్తున్నందుకు ప్రిన్స్ సిహనౌక్ తన కృతజ్ఞతలు తెలియజేశారు. చైనా కడకటి పరిక్షమద్దతు ఇవ్వగలదని చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మావోసెటుంగ్ తనకు స్వయంగా హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. కంబోడియాలో అమెరికా మద్దతుతో నడుస్తున్న మార్షల్ లోన్‌లోన్‌కు చెందిన ప్రభుత్వముపై పెద్ద ఎత్తున దెబ్బ తీస్తుందన్నారు. శ్రీ చౌఎన్‌లై సిహనౌక్ అనుకూల దళాలను అభినందించారు. నాంఫెన్ ప్రభుత్వంలో ఇటీవల జరిగిన మార్పులను పదవి కోసం ప్రాకులాటగా శ్రీ చౌ అభివర్ణించారు.

అమెరికా ప్రభుత్వం ఇండో చైనా దేశాలపై అన్ని రకాల దురాక్రమణ యుద్ధాన్ని విరమించాలని, ఇండో చైనా నుంచి అమెరికా, దాని మిత్ర రాజ్యాలు తమ సైన్యాలను, సైనిక స్థావరాలను బేషరతుగా పూర్తిగా వెంటనే ఉపసంహరించి వేయాలని ఆయన గట్టిగా కోరారు.

విందుకు హాజరయినవారిలో చైనా ఉన్నతాధికారులు, తజుద్దు ఉపప్రధాని శ్రీ మహమ్మద్‌రియాద్ నాయకత్వాన గల తజిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధివర్గం సహా 400 మంది అతిథులు ఈ విందులోపాల్గొన్నారు.

జలాంతర్గామి దళం పటిష్ఠతకు చర్యలు

లోక్‌సభలో మంత్రి వి. సి. శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 24 : భారత నౌకాదళం లోనిజలాంతర్గాములవిభాగాన్ని పటిష్టంచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నేడు లోక్‌సభలో శ్రీ ప్రసన్నభాయ్ మెహతా అడిగిన ఒక ప్రశ్నకు రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ విద్యాచరణ్‌శుక్లా జబులు చెప్పారు.

అనుబంధప్రశ్నకు ఆయన జవాబిస్తూ, అణుశక్తితో నడిచే జలాంతర్గాములను సేకరించే ప్రతిపాదన ఏదీ లేదన్నారు.

ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో మన జలాంతర్గామి దళం ఎంతో సమర్థవంతంగా విధేసి, శత్రువులకు భారత తీరానికి చాలా దూరంగా ఉంచాయని మంత్రి చెప్పారు.

రహస్య సమాచారం అన్న కారణంపై మునకుగల జలాంతర్గాముల సంఖ్యను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. అయితే మునకు నాలుగు జలాంతర్గాములున్నాయని అందరికీ తెలిసిందే.

జలాంతర్గాములను నడపడానికి సమర్థత కలిగిన నౌకాదళం శిక్షణ ఇస్తున్నదని మరో ప్రశ్నకు మంత్రి జవాబు చెప్పారు.

అపూర్వలాల్ మజుందార్

పశ్చిమబెంగాల్ శాసన సభాపతిగా ఎన్నిక

కలకత్తా, మార్చి 24 : పశ్చిమబెంగాల్ శాసన సభాపతిగా శ్రీ అపూర్వలాల్ మజుందార్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ పదవికి వేరెవ్వరూ నామినేషన్‌లు దాఖలు చేయలేదు.

శ్రీ మజుందార్ లోగడ శాసన సభాపతిగా పని చేశారు.

నేటి సమావేశాలకు మార్క్సిస్టు పార్టీ సభ్యులు, సంస్థా కాంగ్రెసు సభ్యులు హాజరు కాలేదు. గోర్కాలీగ్ సభ్యులు మాత్రం హాజరైనారు

ఉపసభాపతిగా శ్రీ హరిదాస్ మిత్ర నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ మిత్ర లోగడ ఉపసభాపతిగా పని చేశారు

శుభారంభము ! విస్తరించిన వారి నూతన భవనములవారి నిర్మాణము అతిథిమర్యాదగా జరిగినది. ఇకనూరేళ్ళు నుండి కాలాన్నయినదుర్మార్గం లంచాలను మాన్పుచూ కాంక్షలు.



నగరంతో పల్లెకు వస్త్రవ్యాపారకేంద్రం ఇక్కడ మీకు అతి నూతనమయిన పెనారస్, కంచి, భర్మవరం, అరణి, బెంగుళూరు, చందేరి పట్టు చీరలకు. ప్రత్యేక వెరైటీస్ కలవు. జపాన్ వైలెట్స్ యంబ్రాయిడరీ చీరెలకు మాప్రత్యేకతతో...

అశోక్ స్టోర్స్ ఫోను...76537 బీసెంటురోడ్...విజయవాడ-2

డిస్ట్రిబ్యూషనో హక్కులు

హరిశ్చంద్ర (తెలుగు — రంగారావు, శక్తిమాన్యాం) తమిళనాడు డిస్ట్రిబ్యూషన్ వహించువారు, హేమా ప్రొడక్షన్స్, 24 స్టేషన్ రోడ్డు, మద్రాసు—24 వకు వ్రాయుడు.

26th Draw
Rajasthan
STATE LOTTERIES
రోజువారీ డ్రా ఫలితములు
డ్రా తేది: 22—3—1972
1 కు బహుమతి రు. 3,000/—
E 012777
రు. 500 వంతున 4 బహుమతులు
A 154157 B 394509
C 057499 D 481914
పై సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున కన్సోలేషన్ ప్రైజులుగెలవగలవు
డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు

వేలం అమ్మకము

తేది 28—3—1972 నాడు ఉదయం పర్యేక్షణ్ ఇండియా, బైజుల్‌పలాస్, హైదరాబాద్‌నందు ఉ: 10—30 గంటలకు బ్యాటరీలు, టెంట్లు, టార్పాలిన్లు మొదలైన ఏజీస్ లక్షిస్, హైదరాబాద్ వద్ద ఉ: 11—30 గంటలకు టెక్ రెయింగ్‌టన్ రాండ్, గ్రాడ్ మరియు పాత్ర టైపురైటర్లు మొదలైన బి.ఇస్ లక్షిస్, ఇనిం ఏరోఫోర్స్ ఆదాయం ప్రాజెక్ట్ పేరిగా ప్యాకింగ్, సికింద్రాబాద్—3 వద్ద సా: 3 గంటలకు పాత్/యు కార్లు మరియు లారీలు ఏ. ఎస్. స్టేషన్, బిగంపేట వద్ద తేది 29—3—72 ఉ. 10—30 గంటలకు గ్రౌండ్ రేడియో ఇన్‌స్ట్రుమెంట్స్ బ్యాటరీలు, మింట్, హైదరాబాద్‌వద్ద తేది 29—3—72 మ. 1 గంటలకు ఏ.సి. & డి.సి. షేపింగ్ & పాక్‌సా యంత్రము బాక్సు (డిస్పోజబుల్ డైరెక్టరేట్ వారి తరువున) చిత్తూరుకు & కంపెనీ మద్రాస్—1 (ఫోన్ నెం: 21276) వారిచే బహిరంగ వేలంలో విక్రయింపబడును.

EDUCATIONAL

ACCOUNT TEST (Andhra Pradesh) Special and Departmental Tests Postal Tuition offered Summaries and previous years' Questions / Answers available Prospectusfree. Apply ACCOUNT TEST INSTITUTE Post Box No 760, Madras-8

హోమియోపతి వైద్యము

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రస్పెక్టస్‌కొరకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
27—1—24, ఏలూరురోడ్,
గవర్నరుపేట, విజయవాడ—2.

భారత ప్రభుత్వము
భాభా అటామిక్ రిసర్చ్ సెంటర్
అర్కిటెక్చర్ & సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, ట్రాంబే, బొంబాయి—85.
SHAR ప్రాజెక్టు: శ్రీహరికోట వద్ద తాత్కాలికమైన హౌసింగ్ కాలనీకి నివాస గృహములు నిర్మించుటకై సివిల్ ఇంజనీరింగు & ఇంటర్నల్ పి. హెచ్. వర్క్సు పనికై — టెండర్లు ఆమ్మకము మరియు అందుకొనుటకు కాలపరిమితి పొడగింపు: టెండరువోటీసు తేది 22—2—72: పైపనికి టెండర్లు తేది 21—3—72 వరకు గాక తేది 1—4—1972 వరకు పొడిగించబడును. టెండర్లు తేది 23—3—72 వరకు గాక తేది 3—4—72 మధ్యాహ్నం 2—30 గంటల వరకు అందుకొనబడి, అదే దినము సా: 3—00 గంటలకు తెరువబడును. ఇతర షరతులన్నియు మార్పులేక యథాప్రకారము వుండగలవు.
సూపరింటెండింగ్ ఇంజనీరు.
(డిస్ప్లే)

సి.పి.డబ్ల్యు.డి. హైదరాబాద్

హైదరాబాద్ వద్ద నేషనల్ పోలీస్ అకాడెమీకి భవనములు నిర్మించుటకు (సబ్‌హెడ్: మ్యూనిసిపియం నిర్మాణము) టెండరువేసిన బిడ్డరు కంపోజిట్ టెండర్లను 22—4—72 వరకు భారత ప్రెసిడెంటు తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం.I, సి. పి. డబ్ల్యు. డి., సుల్తాన్ బజార్, హైదరాబాద్—1 వారు కోరుతున్నారు. అంచనా విలువ రు.2,65,333 టెండరు ఫారమును రు 15 వంతున చెల్లించి 20—4—72 వరకు పొందవచ్చును. ఇతర వివరములకు 22—3—1972 తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.
davp. 635(1783 71

రిజిస్ట్రేషన్

ట్రేడ్‌మార్కులు, పేటెంట్లు, డిజైనులు అల్ ఇండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కథలు—పాటలు — గవర్నమెంటు కాపీరైట్సు లన్ పొందుటకై మాతో సంప్రదించండి.
L. R. Swami Co., Trade Mark Agents. 96—A, Mount Road, Teynampet, Madras—18, Phone: 443629.

ప్రకటన

ధర్మం జయించాలి !
ధర్మం కొరకే మా పోరాటం !!
నేడే 'ధర్మవిజయం'లో పాల్గొనండి !!!
ఇప్పటికి 3000 మంది పాల్గొన్నారు.
సభ్యత్వం, సత్‌సాహిత్యం ఉచితం.
నేడే వ్రాయండి. పి. బి. 1654.
సికింద్రాబాదు—3. (ఎ. పి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ, ఆత్మకూరు డివిజను, కర్నూలు జిల్లా

వేలం నోటీసు

కర్నూలుజిల్లా ఆత్మకూరు డివిజను అడవులలోని 1970—71 మరియు 1971—72 సంవత్సరపు డిపార్టుమెంటల్ ఎక్స్ట్రాక్షన్ స్కీముకు సంబంధించిన కలప, వంట చెరకు, బొగ్గు, లాట్సువారీగా బైర్లూట్ మరియు ఆత్మకూరు డిపోలో ఇంతకుముందు వేలము RC. NO. 40570/40 8—11—71 మరియు 6—1—72 తేదీలలో నోటీసులో ప్రచారముచేసిన కలప మరియు వంట చెరకు మినహాయించి ఈ క్రింద కనుపరచిన తేదీలలో ఆత్మకూరు జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేగాని వారి ప్రతినిధినల్ల గాని బహిరంగముగా వేలం చేయబడును. వేలం షరతులు వివరములు మొదలగునవి జిల్లా ఫారెస్టు ఆఫీసరువారి కార్యాలయమునుండి పొందవచ్చును.

వేలం తేది.	వేలం చేయు స్థలము	వివరము లు
27—3—72	గవర్నమెంటు డిపో	కలప 200ఘ.అ.
11—00 A.M.	బైర్లూట్	వంటచెర్కు 2000టన్నులు
28—3—72	గవర్నమెంటు టింబర్ డిపో	కలప 150 ఘ. అ.
11—00 A.M.	ఆత్మకూరు	వంటచెర్కు 500టన్నులు బొగ్గు 800 బస్తాలు.

(సం.) సి. మురళీధరరావు,
ఆత్మకూరు, 10—3—72. } జిల్లా ఫారెస్టు ఆఫీసరు, ఆత్మకూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

చిత్తూరుమండలి రీజనల్ పోల్ట్రీ ఫారమునకు, కేంద్రీయ వీర్య సేకరణ కేంద్రము తిరుపతికును కోళ్ళ క్షేత్రము అలూరుకు (నెల్లూరు జిల్లా) ఈ క్రింద కనిన ఆహార దినములు 1—4—72 నుండి 31—3—73 వరకు కావలసియున్నది. కావున టెండర్లు 25—3—1972 ఉదయం 10 గం. కు దాఖలు చేయుకోరబడుచున్నది.

1. పరిమాణము } ఈ క్రింద మదహరించ బడినది.
2. ఎస్టిమేటు ఖరీదు.
3. కాంట్రాక్టు కాలము 1.4.72 నుండి 31.3.73 వరకు.
4. టెండరు డాకుమెంట్లు మరియు షరతులు కాపీ ఖరీదు } రూ. 5.15 నయా పైసలు.
5. చెల్లించ వలసిన ఎడ్వాన్సు డిపాజిట్లు సొమ్ము } 1 రు. 500/— ఒక సామాగ్రి 2 రు. 1000 ఒకటికంటే మించిన సామాగ్రులకు.
6. టెండరు డాకుమెంట్లు జారీకి కాలపరిమితి 25.3.1972 సా. 1 గంటవరకు.
7. టెండర్లు అందుకొనుటకు ఆఖరుతేది. 25.3.72 సా. 2 గంటలవరకు.

టెండరు ఫారములు ఇతరులకు మార్చకూడదు. టెండరు డాకుమెంట్లు మరి దినములందు యేదైనప్పటికి 25.3.1972 పుదయం 10. గం.ల వరకు పోల్ట్రీ ఆఫీసర్ రీజనల్ పోల్ట్రీ ఫారము, చిత్తూరుమండి పొందవచ్చును.

ఈ క్రింది సంతకందారు తక్కువ టెండరును అంగీకరించవలసిన బాధ్యత వహించరు. మరియు యే వివరములు తెలుపకనే యే టెండరు నైనవూ తేక అన్ని టెండర్లను నిరాకరించుటకు లేక యే ఒక టెండరునుగాని లేక ఒకటికంటె హెచ్చు టెండర్లనుగాని పాక్షికంగా అంగీకరించుటకుగాని అధికారము కలిగి యున్నారు.

వివరములు అనుబంధము 1972—73

	కేంద్రీయ వీర్య సేకరణ కేంద్రం		రీజనల్ పోల్ట్రీ ఫారము చిత్తూరు		కోళ్ళ క్షేత్రం అలూరు (నెల్లూరు జిల్లా)	
వ. నెం.	పొదుగు సొనగూడిన	పొదుగు లేని	పొదుగు సొనగూడిన	పొదుగు లేని	పొదుగు సొనగూడిన	పొదుగు లేని
1	2	3	4	5	6	7	8
1.	తవుడు.	20మెట్	7000	20మెట్	7000	15మెట్	5250
2.	పేరుశనగ పిండి	7½మెట్	4875	30మెట్	19500	10మెట్	6500
3.	ఉలవలు	7½మెట్	—	—	—	—	—
4.	జొన్నరాగి మధ్యరాలు	—	—	40మెట్	26000	—	—
5.	మొక్క జొన్న	—	—	—	—	15మెట్	—
6.	ఎండు చేపలు	—	—	10మెట్	7000	2మెట్	1700
7.	బియ్యపు నూకలు	—	—	—	—	15మెట్	—

పోల్ట్రీ ఫారము చిత్తూరు. } (సం) కె. పెద్దిరెడ్డి, పోల్ట్రీ ఆఫీసరు.

రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశాన్ని మంగళవారం సాయంత్రం ప్రారంభించవచ్చిన గవర్నరు ఖండూభాయ్ దేశాయ్‌కి శాసనసభ గుమ్మం దగ్గర స్వాగతమిచ్చిన సభాపతి శ్రీ పి. రంగారెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ ముఖాసిర్ సా.

పారిస్ శాంతి చర్చలు: అమెరికా బహిష్కరణ

పారిస్, మార్చి 24 : అర్థవంతమైన చర్చలు జరపడానికి హనోయ్, వియత్కాంగ్ ప్రతినిధులు సిద్ధపడే వరకు మళ్లీ తిరిగి ఈ సమావేశానికి రాబోమని అమెరికా ప్రతినిధివర్గం నిన్న పారిస్ శాంతి చర్చల సమావేశంలో ప్రకటించింది.

అయితే ఏకైనా నిర్దిష్టమైన ఆంశాలపై చర్చించడం అవసరమని భావించినప్పుడు అమెరికాగాని, దక్షిణ వియత్నాం గాని సమావేశాలు ఏర్పాటు చేయవలసిందిగా సూచించగలవని అమెరికా రాయబారి విలియమ్ జె. పోర్టర్ చెప్పారు.

మూడేళ్లుగా జరుగుతున్న ఈ సమావేశానికి అమెరికా ద్రోహం తలపెట్టిన దని కమ్యూనిస్టులు వెంటనే ఖండించారు. రాగల పరిణామాలకు అమెరికాయే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హనోయ్ ప్రతినిధి క్వాన్‌థుయి అన్నారు.

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ విదేశాంగ మంత్రి శ్రీమతి ఎన్ గుయెన్‌థిబిన్ పారిస్ వస్తున్నారన్న వార్త తెలియగానే అమెరికా ఈ చర్య తీసుకొన్నది.

కమ్యూనిస్టుల ఆదేశంలో గల అమెరికన్ యుద్ధ ఖయిదీల పట్ల సముచితంగా ప్రవర్తించాలని శ్రీ పోర్టర్ ఇటీవల చేసిన అభ్యర్థనను కమ్యూనిస్టులు నిరాకరించినందున అమెరికా పారిస్ సమావేశాలను బహిష్కరించింది.

అనుబంధపు పద్దులు

ఆర్థిక మంత్రిచే శాసనసభలో ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 : ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేడు రాష్ట్రశాసన సభలో 1971—72 సంవత్సరానికి 7,24,67,600 రూపాయలు మేరకు అనుబంధపు అంచనాలు ప్రవేశపెట్టారు. 1966—67 సంవత్సరానికి అదనపుగ్రాంటులకు పద్దులను కూడా మంత్రి ప్రవేశపెట్టారు.

లోక్ సభలో గనేశ్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ఉత్సాహంతో, అభీష్టాల మన్నలికీకరణతో కూడిన సుస్థిరత్వమని ఆయన వివరించారు.

సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా మాట్లాడుతూ, ప్రస్తావిస్తూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు పరిధికి లోబడి ప్రభుత్వం అవసరమైనప్పుడు జాతీయీకరణ చేస్తూనే వున్నదని ఆయన అన్నారు.

ఈ ఏడాది బడ్జెట్ అత్యంత వాస్తవిక దృష్టితో కూడినదని, వనరులను సక్రమంగా అంచనా వేసి వాటిని జేతం తవాడు ఎడం ల్కొంటున్న అత్యంత క్లిష్ట లక్ష్యాలను కేటాయించిందని శ్రీ గనేశ్ వివరించారు.

బడ్జెట్‌ను ప్రభుత్వపు మొత్తం వ్యూహంలో భాగంగా తీసుకోవలసిందని ఆయన సభ్యులను కోరారు. గత రెండు సూచనా సంవత్సరాలలో ప్రభుత్వం సాంఘికంగా పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టిందని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగుల జీవన ప్రమాణంలో వచ్చిన కొరతను భర్తీ చేయడానికిగాను వారికి తాత్కాలిక సహాయంగా సుమారు 150 కోట్ల రూపాయలు ఇవ్వబడ్డాయని ఆయన తెలిపారు. బ్యాంకుల జాతీయీకరణ అనంతరం ప్రధాన రంగానికి 161 కోట్ల రూపాయలకు పైగా బుణాలివ్వబడ్డాయి.

ఈ డబ్బు సాంఘిక న్యాయ సాధనకు తోడ్పడిందని చెబుతూ, ఇది పని చేయక పోతే పంపిణీలో సామాజికంగా న్యాయం సాధించడానికి ప్రభుత్వం గైకొనగల చర్యలేమిటని ఆయన ప్రశ్నించారు.

శ్రీ గనేశ్ ప్రసంగం పూర్తి కాకుండానే లోక్‌సభలో అనధికార కార్యక్రమంపై సభలో చర్చ ప్రారంభమైంది.

నగర్వాలా, కాశ్యప్ మృతిపై లోక్‌సభలో రభస

న్యూఢిల్లీ, మార్చి 24 : అరవైలక్షల రూపాయల మేరకు స్టేట్‌బ్యాంకిని మోసగించడానికి సంబంధించిన కేసులో నిందితుడైన శ్రీ నగర్‌వాలా, ఆ కేసును దర్యాప్తు జరుపుతున్న పోలీసు అధికారి "విచిత్రం"గా మరణించడంపై ప్రభుత్వం ఒక ప్రకటన చేసేలా ఒత్తిడి చేయడానికి నేడు లోక్‌సభలో ప్రతిపక్షాలు కలసి కట్టుగా ప్రయత్నించాయి.

సభాపతి ప్రభుత్వాన్ని రక్షించడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సమాధాన మివ్వవలసి వచ్చే ప్రశ్నలను ఆయన ఎన్నడూ అనుమతించలేదన్న ఆరోపణల నుంచి శ్రీ ధిల్లాన్ ఆత్మరక్షణ చేసుకోవలసి వచ్చింది.

శ్రీనగర్‌వాలా మృతిపై ఒక పబ్లిక్ డివిజనల్ మేజిస్ట్రేటు విచారణ జరుపుతున్నారని ప్రభుత్వం తెలియ జేసినందున, శ్రీ జ్యోతిర్మయిబాసు (మార్క్సిస్టు) సావధాన తీర్మానాన్ని తాము అనుమతించలేదని, విచారణ అయిపోయిందని ప్రభుత్వం తెలియ జేస్తే తీర్మానాన్ని తాము పరిశీలిస్తామని శ్రీధిల్లాన్ పేర్కొన్నారు.

అనుమతించదగిన పరిమితులకు లోబడి ఈ అంశం సాధారణ బడ్జెట్‌పై చర్చలో ప్రస్తావించబడుతుందని ఆయన తెలిపారు.

శ్రీ నగర్‌వాలాపై విచారణ జరుగుతుండగా కస్టడీలో ఆయన మరణించారు. కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి కాశ్యప్ శ్రీ నగర్వాలా మరణించడానికి కొన్ని వారాల ముందు కారు ప్రమాదంలో మరణించారు.

బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ప్రస్తావించినప్పుడు జరగగల పరిశీలనకన్నా హెచ్చుగా ఈ సమస్యను పరిశీలించడం అవసరమని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఈ సమస్యను ప్రస్తావించినప్పుడు సభ్యులు ప్రస్తావించే అంశాలకు జవాబుచేప్పే బాధ్యత ప్రభుత్వానికి ఉండదని వారు పేర్కొన్నారు.

కాగా సావధాన తీర్మానాన్ని సభాపతి విరాకరించినప్పుడు ఆ విషయాన్ని సభ్యులకు తెలియ జేసే ఆచారం ఎందుకు విరమించబడిందని కూడా సభ్యులు ప్రశ్నించారు.

సంఖ్యాబలం లేనందున ప్రతి పక్షాలు ఏమీ చెయ్యలేక పోతున్నాయన్న భావం కలుగ నివ్వరాదని శ్రీ హిరేన్‌ముఖర్జీ (సి. పి. ఐ.) అన్నారు.

శ్రీ బాసు తమ సావధాన తీర్మానాన్ని అనుమతించాలని ఒత్తిడి చేస్తూ, శ్రీ నగర్‌వాలా మృతి విస్తృతంగా ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు.

శ్రీ నగర్‌వాలా మృతిపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలన్న కోరికను శ్రీ అటల్ బిహారీవాజిపాయ్ (జన సంఘం) బలపరుస్తూ శ్రీ నగర్‌వాలా మృతి వెనక ఏదో కంభికోణం వుందన్న భావం సావధాన తీర్మానం తిరస్కృతి వల్ల కలుగు తుందని అన్నారు. శవపరీక్ష నివేదికను పార్లమెంటుకు సమర్పించాలని ఆయన కోరారు. విచారణను హైకోర్టు న్యాయమూర్తిచే జరిపించవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ హిరేన్‌ముఖర్జీ మాట్లాడుతూ వ్యాయ విచారణ జరుగు తున్నదని చెప్పి యిదివరలో ప్రభుత్వం తప్పించుకోగలిగిందనిఅన్నారు. కేసుకుసంబంధించిన దబ్బు ఏమైందో ప్రజలు తెలుసుకొనగోరుతున్నారని, యిప్పుడు పార్లమెంటులో చర్చిస్తేనే మార్గాంతరంలేదని ఆయన పేర్కొన్నారు.

ఇతర సభ్యులు అభ్యంతరాలు లేవనెత్తబోగా కొద్దిమంది సభ్యులు సభను గుప్పిట పెట్టుకొనడాన్ని అనుమతించబోమని అంటూ సభాపతి సభాకార్యక్రమంలోని తర్వాతఅంశాన్ని చేపట్టారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 24 : కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఇక్కడ ఈ నెల 25వ రాజ్య సభ ఎన్నికలకు అభ్యర్థులను ఖాయం చేసే నిమిత్తం సమావేశమవుతుంది.

భారత్, అమెరికా సంబంధాలలో ప్రోత్సాహకరమయిన ధోరణులు

న్యూయార్క్‌లో భారత రాయబారి రూబా వెల్లడి

న్యూయార్క్, మార్చి 24 : భారత్, అమెరికా సంబంధాలలో ఇప్పుడు ప్రోత్సాహకరమయిన ధోరణులు నిస్సందేహంగా కనిపిస్తున్నాయని వాషింగ్టన్‌లోని భారతరాయబారి శ్రీ ఎల్. కె. రూబా నిన్న చెప్పారు.

ఇక్కడ సెయింట్ రెజిస్ హోటల్‌లో శ్రీ రూబా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఉభయ ప్రభుత్వాల మధ్య సంభాషణలు జరిగితే తాను హర్షించగలనంటూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటనను ప్రస్తావించారు.

చర్చలకు ప్రాతిపదిక సిద్ధమయినట్లు తాను భావిస్తున్నానని సత్సంబంధాల కోసం కృషి చేయాలనే విషయంలో మానసిక మయిన సంసిద్ధత ఇరువక్షాలా వ్యక్తమవుతోందని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వానికి పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ఫికర్‌అలీభుట్టోకు మధ్యమంతవాలు జరిగే అవకాశమేదైనా వున్నదా అని అడుగగా అలాంటి చర్చలు ఎప్పుడు జరుపవన్నా జరుపడానికి భారతదేశం సిద్ధమేనని శ్రీ రూబా సమాధాన మిచ్చారు.

ఉద్రిక్తతతోకాకుండా సమ్మిళిత భావంతో శ్రీ భుట్టో చర్చలకు దిగడానికి వీలుగా ఆయనకు కొంత వ్యవధి యివ్వవలసి వున్నదని శ్రీ రూబా అన్నారు.

చిటగాంగ్‌కు దక్షిణాన వున్న కొండ ప్రాంతాలలో తిరుగుబాటు గిరిజనులను భారతీయ సైనికులు ఏరివేస్తున్నారని బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరికమీద, సమ్మతి మీద ఈ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

ఈ తిరుగుబాటు దారులకు పాకిస్తాన్ ఆయుధాలను సమకూర్చినదని బర్మాగుండా చైనామరిచి కూడావారికి ఆయుధాలు అందిపుంటాయనుకుంటున్నామని ఆయనచెప్పారు.

మహారాష్ట్ర బడ్జెట్

బొంబాయి, మార్చి 24 : కొత్త పన్నులు లేకుండా 47.93 కోట్ల రూపాయలు మిగులుతో 1972—73 సంవత్సరం తాత్కాలిక బడ్జెట్‌ను మహారాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎం. డి. చౌధురి నేడు రాష్ట్ర శాసనసభకు సమర్పించారు.

వచ్చే ఏడాది మొదటి నాలుగు మాసాలకు ప్రభుత్వ వ్యయముపై ఆమోదం పొందడానికి తాను తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు శ్రీ చౌధురి చెప్పారు.

కొన్ని ఏండ్లవరకు సవ్యేలు, లాకౌట్లు వాయిదా

పారిశ్రామికులు, కార్మికులకు కేంద్ర మంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌధురి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 24 : సమ్మెలు, లాకౌట్లు కొన్ని సంవత్సరాల వరకు వాయిదా వేయవలసిందని రాష్ట్రపతి చేసిన విజ్ఞప్తులను తీవ్రంగా పరిశీలించవలసిందని, జాతీయ కార్మిక సంఘాలు, పారిశ్రామిక సంస్థల నాయకులను పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌధురి నేడు కోరారు.

ఉత్పాదక శక్తిపై జాతీయ ఉత్పాదక మండలి ఏర్పాటు చేసిన త్రైపాక్షిక జాతీయ సదస్సులో చర్చలను ఆయన ప్రారంభించారు. మండలికి ఆయన అధ్యక్షుడు.

పారిశ్రామికులు, కార్మికులు దీర్ఘకాలిక ఉత్పాదక ఒప్పందం కుదుర్చుకోవాలని, శాంతి, ప్రగతి, ఉన్నత జీవిత ప్రమాణాల సాధనకు ఇది ఎంతగానో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

దానికి ప్రతి పారిశ్రామిక సంస్థలోను యజమానులతో సమిష్టి బేరసారాలు నిర్వహించి, సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయగల ఏకైక సంస్థను నెలకొల్పే ఆరోగ్యకరమైన సంప్రదాయాన్ని రూపొందించుకోవడం చాలా ముఖ్యమని శ్రీ చౌధురి చెప్పారు.

ఉత్పత్తి పెంపుదల అవసరంపై అంగీకారం

ఆర్థికాభివృద్ధి వేగం పెంచడానికి పారిశ్రామిక రంగంలో ఉత్పాదక శక్తిని త్వరగా పెంచడం అత్యవసరమని పారిశ్రామికులు, జాతీయ కార్మిక సంఘాల నాయకులు అంగీకరించారు. అయితే దీనికి అవసరించే వద్దతుల విషయంలో వారు విభేదించారు.

ఉత్పాదక శక్తి తక్కువగా వుండడానికి కారణం కార్మికులేనని పారిశ్రామికులు అనగా, జీవన ప్రమాణాలు తక్కువగా వున్నందున సగటు భారతీయ కార్మికుని సమర్థత తక్కువగా వున్నదని కార్మిక నాయకులు అన్నారు.

రాష్ట్రంలో గేర్ల ఉత్పత్తి కర్మాగారం స్థాపనకు ప్రాథమిక అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 : ఆటో మొబైల్ గేర్ల ఉత్పత్తికి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సదుపాయం స్థాపనకుగాను, తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం చెందిన శ్రీ ఎ. వి. రెడ్డికి కేంద్ర ప్రభుత్వం అనుమతి సంకల్పం తెలిపే పత్రాన్ని జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సిఫార్సుపై కేంద్రం ఈ పత్రం యిచ్చింది. ఈ కొత్త పరిశ్రమ వార్షిక ఉత్పత్తి శక్తి 3 వేల టన్నులు వుంటుంది. పెట్టుబడి 328 లక్షల రూపాయలుంటుంది.

ఈ పరిశ్రమ మొత్తం మూడు లేక నాలుగు ఎందల మందికి ఉపాధి చూపగలదని అంచనా వేయబడింది.

—:o:—

నిరాయుధీకరణ చర్చలలో చైనా భాగస్వామ్యం

భారత్ సూచన

జెనీవా, మార్చి 24 : జెనీవా నిరాయుధీకరణ మహాసభలో చేరవలసిందిగా చైనాకు భారత్, మంగోలియాలు నిన్న విజ్ఞప్తి చేసినవి.

భారత ప్రతినిధి శ్రీ పి. కె. జెనర్జీ ఈ సభలో మాట్లాడుతూ, నిరాయుధీకరణ చర్చలలో (ప్రస్తు), పీపుల్సు చైనాలు భాగస్వామ్యం వహించాలన్న అంతర్జాతీయ సమాజం అభిమతం ఇప్పుడు మరింత బలపడిందని, అద్యతన భావిలో ఈ దేశాలు కూడా పాల్గొనగలవని ఆశించబడుతున్నదని అన్నారు.

—:o:—

రాజ్యసభకు రాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థులు

పి. సి. సి. అధ్యక్షునికి, ముఖ్యమంత్రికి అధికారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 : రాజ్యసభకు జరగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ చేయదలచిన అయిదు స్థానాలకు అభ్యర్థులను ప్రధానితో సంప్రదించి ఖరారు చేయడానికి పి. సి. సి. అధ్యక్షునికి, ముఖ్యమంత్రికి అధికార మివ్వాలని ప్రదేశ్ ఎన్నికల సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది.

రాష్ట్ర శాసనసభకు కాంగ్రెస్ పార్టీని ఆధిక్యమైన మెజారిటీతో గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సంఘం కృతజ్ఞత తెలిపింది.

ఎన్నికల ప్రణాళిక ప్రకారం ప్రజల కిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి సర్వతోముఖ ప్రగతి సాధనకు కాంగ్రెస్ కష్టించి కృషి చేయగలదని సంఘం హామీ యిచ్చింది.

—:o:—

మండలిలో గవర్నర్ ప్రసంగంపై చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24: మొన్న శాసన మండలిలో శ్రీ నివర్తి వెంకటనుబ్బయ్య (కాంగ్రెసు) గవర్నరు ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ రాష్ట్రంలో ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన అపారమైన మద్దతుతో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పరచి, వచ్చేఅయిదేండ్లకాలంలో జవరంజకంగా పరిపాలన సాగించగలరని తాము ఆశిస్తున్నామని అన్నారు.

మొన్న శ్రీ వెంకటనుబ్బయ్యలనం పూర్తిగా చేసిన ప్రసంగంలో కాంగ్రెస్ అభ్యర్థిగా అనామకులకు కూడా అనంఖ్యాకంగా ప్రజలకు ఆశండ విజయం చేకూర్చడంతో కాంగ్రెస్ పార్టీ విధానాలు, కార్యక్రమాల పట్ల వారికి ఎంతటి విశ్వాసం కలదో విదితం అవుతున్నదన్నారు.

శుక్రవారంనాడు శ్రీ వెంకటసుబ్బయ్యగారు ప్రసంగాన్ని కొనసాగించగలరని సభ అధ్యక్ష స్థానంలో వున్న ఉపాధ్యక్షులు శ్రీ ముఖిసార్‌షా ప్రకటించి, సభను ఆ నాటికి వాయిదావేశారు.

—:o:—

జంట నగరాల్లో నిషేధాజ్ఞలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 : మార్చి 27 ఉదయం నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జంట నగరాల్లో సభలు, పూరేగింపులపై నిషేధాజ్ఞలు జారీ చేస్తూ నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వు వేశారు.

రాణినగర్‌లో అగ్ని ప్రమాదం

450 గుడిసెల దగ్ధం: 2 వేల మందికి నిరాశ్రయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 : అనంతపురం జిల్లాలోని రాణినగర్‌లో మార్చి 22న జరిగిన అగ్ని ప్రమాదంలో 450 గుడిసెలు దగ్ధమైనవని, 2 వేల మంది నిరాశ్రయులయ్యారని నేడు రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయానికి అందిన వార్తల్లో తెలుస్తున్నది.

బాధితులకు సత్వర పరిహారం చెల్లించే విషయం రెవిన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు.

సుమారు లక్ష రూపాయల దాకా నష్టం జరిగి ఉండవచ్చునని అంచనా.

ఎం.ఎల్.ఎ.గా జితేంద్ర రెడ్డి ప్రమాణ స్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 : ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ జితేంద్రరెడ్డి బుధవారంనాడు రాష్ట్ర శాసనసభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. శాసన సభ్యులు ప్రమాణ స్వీకారాలు చేసిన మార్చి 20న శ్రీ రత్న సభాపతి హాజరు కాని విషయం తెలిసిందే.

28 న ఉపసభాపతి ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 : ఉప సభాపతి ఎన్నిక, మార్చి 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని సభాపతి శ్రీ పి. రంగారెడ్డి బుధవారంనాడు రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

శ్రీమతి కె. ఎస్. నాగరత్నమ్మ మైసూరు అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నిక

బెంగుళూరు, మార్చి 24: మైసూరుశాసన సభ స్పీకర్‌గా నేడు 46 సంవత్సరాల వయస్సుగల శ్రీమతి కె. ఎస్. నాగరత్నమ్మ ఎన్నికైనారు.

దేశంలో సభాపతిగా ఎన్నికైన మొదటి మహిళ ఈమేనని ముఖ్యమంత్

విజయవాడలో స్కూటర్ల కర్మాగారం ప్రతిపాదన రద్దు

లైసెన్సుకు దరఖాస్తు చేసినవారు ప్రభుత్వం పెట్టిన షరతులను నెరవేర్చని ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 24: స్కైవేస్ రంగంలో స్కూటర్లను తయారు చేసేందుకు విజయవాడలో ఒక కర్మాగారం ఏర్పాటుకు లైసెన్సు కోసం దరఖాస్తు చేసినవారు షెటర్ అనే ఇంటెంట్‌లో విధించబడిన షరతు లను నెరవేర్చనందువల్లను, గడువు పొడిగింపు కోరకపోవడంవల్లను ఆ ప్రతిపాదనను విరమించు కోవడం జరిగిందని కేంద్ర పరిశ్రమల అభివృద్ధి శాఖామంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌదరి మొన్న లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

హైదరాబాదులో స్కూటర్లు, కర్మాగారం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి సంస్థకు, విజయవాడలో స్కూటర్ల కర్మాగారం ఏర్పాటుకు మద్రాసుకు చెందిన శ్రీ పి. వి. రమణయ్యకు 1970 అక్టోబరు నెలలో షెటర్స్ అండ్ ఇంటెంట్ జారీ చేయడం జరిగిందనీ పీటీ గడువు ఒక సంవత్సరమనీ, సాలుసరి 24 వేల స్కూటర్లు, కొన్నిచోట తయారు చేయడానికి ఈ కర్మాగారంలో ఉత్పత్తి సదుపాయాలు ఉండాలని పరిశీలించడమైనదనీ కూడా శ్రీ మొయినుల్‌హక్ శ్రీయుతులు కె. మల్లన్న, డి. ఎ. చౌదరి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి సంస్థకు ఇవ్వబడిన షెటర్ అండ్ ఇంటెంట్ గడువు ఆ సంస్థ దరఖాస్తు పై 1972 సెప్టెంబరు 6 వ తేదీవరకు పొడిగించబడిందనీ, ఆ సంస్థ ఏర్పాటు చేసే కర్మాగారం ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందో ఈ దశలో చెప్పడం సాధ్యం కాదనీ కూడా ఆయన అన్నారు.

ఎలక్ట్రానిక్స్ విషయాల సహాయమంత్రి శ్రీ కె. పి. పంత్, శ్రీ ఎం. ఎస్. మాలిక్ అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, సాలుసరి 20 వేల టెలివిజన్ సెట్లు తయారు చేసే కర్మాగారాన్ని ఏర్పాటు చేసేందుకు హైదరాబాదులో భారత ఎలెక్ట్రానిక్స్ కార్పొరేషన్‌కు ఇటీవల లైసెన్సు ఇవ్వబడిందని తెల్పారు. ఈ పరిశ్రమల రంగంలో సాలుసరి ఐదువేల టెలివిజన్ సెట్లు తయారీకి ఒక కర్మాగారాన్ని నెలకొల్పేందుకు ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థను కూడా అనుమతించడం జరిగింది.

రాజ్యసభ ఎన్నికకు అభ్యర్థిత్వం

ఉపసంహరించుకోవాలని శ్రీ రాజ్ నారాయన్‌కు శ్రీ దండావతే ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 24: లోక్‌సభ ఎన్నికలలో వోడిపోయిన పార్టీ సభ్యుని అయిదేళ్ళ దాకా రాజ్యసభ సీటుకు పోటీ చేసేందుకు అనుమతించరాదని, సోషలిస్ట్ పార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదించిన మార్గదర్శకసూత్రములో పొందుపరచబడి వున్నందున రాజ్యసభ ఎన్నికలకు అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవలసిందని, శ్రీ రాజనారాయణను, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధుదండావతే కోరారు.

తమ పార్టీ ఆమోదించిన మార్గదర్శక సూత్రాలను భాతరు చేయకుండా శ్రీ రాజనారాయన్, యు. పి. అసెంబ్లీ నియోజక వర్గం నుంచి రాజ్యసభకు ఎన్నిక నిమిత్తం నామినేషన్ అ మొన్న దాఖలు చేశారు.

ఉత్తరప్రదేశ్‌నుంచి రాజ్యసభ ఎన్నికకు పార్టీ అభ్యర్థి శ్రీమతి శకుంతలా శ్రీవాస్తవ అని శ్రీ రాజనారాయణకు ఒక లేఖలో శ్రీ దండావతే తెలియపరిచారు.

పాకిస్తాన్‌కు చైనా మద్దతు

భుట్టోకు చౌ ఎన్ లై హామీ

హాంగ్‌కాంగ్, మార్చి 24: పాకిస్తాన్‌కు, జమ్ము— కాశ్మీర్ ప్రజలకు పీపుల్స్ చైనా "సుస్థిర మైన మద్దతు" అభిన్న జేస్తున్నదని ప్రధానమంత్రి శ్రీ చౌఎన్‌లై పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్‌ఫికర్‌అలీ భుట్టోకు తెలియజేశారని సదరైనా వార్తా సంస్థ మొన్న పేర్కొన్నది.

నిన్న పాకిస్తాన్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ భుట్టోకు శ్రీ చౌఎన్‌లై ఒక సందేశం పంపుతూ, ఉభయ దేశాలమధ్య సంప్రదాయ సిద్ధంగా ఉన్న మైత్రి"ని ప్రస్తావించారు.

విదేశీ దురాక్రమణకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో పాకిస్తాన్ విలువ దేశాల సాయం భూతిని, మద్దతును పొందిందని ఆయన అన్నారు.

లక్నో — ఆగ్రా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికుల దోపిడీ

ఎటా (ఉత్తరప్రదేశ్), మార్చి 24:— లక్నో—ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్న 50 మంది ప్రయాణికులకు చెందిన సుమారు 1 లక్ష రూపాయిల విలువ చేసేవస్తువులను గత శనివారం రాత్రి సాయుధ బందిపోట్లు అపహరించుకొని పారిపోయిన ఉదంతం, మొన్నఇక్కడ ఆలస్యంగా తెలియవచ్చింది.

2—టయర్ కోచ్‌లోనికి బందిపోట్లు అనోజ వద్ద బలవంతాన ప్రవేశించి,ప్రయాణికుల సామానులను జలాల్‌పూర్ పునవారే, జాసోదా స్టేషన్‌ల మధ్య బయటకు విసరివేశారు. ఆ తర్వాత అలారం గొలుసును లాగి వారు తప్పించుకొని పారిపోయారు.

మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు విజయవాడ రాక

విజయవాడ, మార్చి 24: రాష్ట్ర సాంఘిక సంక్షేమ మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు హైదరాబాద్ నుండి కారులో అవనిగడ్డ వెడుతూ యిక్కడ ఒక గంటసేపు మకాం చేశారు. శ్రీ కృష్ణారావు సువారు 7 గంటలకు విచ్చేశారు. వారితో శాసన సభ్యులు శ్రీయుతులు కె. సోమేశ్వరరావు, నమిదేశ్వరరావు, కటారి సత్యనారాయణ, శాసన మండలి సభ్యులు శ్రీ పంటా కృష్ణమూర్తి, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామిగారలు కూడా విచ్చేశారు.

సిటీ కాంగ్రెసు కమిటి తరపున జిల్లా పరిషత్ అతిథి గృహంలో మంత్రి గౌరవార్థం తేనీటివిందు జరిగింది. సిటీకాంగ్రెసు కమిటి కార్యదర్శి శ్రీ వై. వి. రాఘవరావు నాయుడు స్వాగతం యిచ్చారు. మున్సిపల్ చేర్మన్ డా. జి. పూర్ణచంద్రరావు, శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, జయన్న వీరరాఘవరావు, గుడివాడ పేర్రాజు, డా. ఎన్. సత్యనారాయణ, నాగేశ్వరరావు ప్రభృతులు మంత్రికి పుష్పమాలలు సమర్పించారు.

శ్రీ కృష్ణారావు తమ స్వగ్రామంలో నిన్న శ్రీరామ నవమికి కళ్యాణం చేయటానికి వెళ్ళారు. 24వ తేదీ ఉదయం మళ్ళీ అవనిగడ్డ నుండి బయలుదేరి హైదరాబాద్ వెళుతారు.

అయిదవ ప్రణాళికకు ప్రాతిపదిక కాగల మౌలిక లక్ష్యాలు

పరిశీలనకు ఏప్రిల్ మొదటి వారంలో ప్రణాళికాసంఘం సంపూర్ణ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 24 : అయిదవ పంచవర్ష ప్రణాళిక (1974—79)కు ప్రాతిపదిక కాగల 'మౌలిక లక్ష్యాల' గురించి పరిశీలించే నిమిత్తం, ప్రణాళికా సంఘం సంపూర్ణ సమావేశం ఏప్రిల్ మొదటి వారంలో జరుగుతుంది అని తెలుస్తున్నది.

'మౌలిక లక్ష్యాల' గురించిన ముసాయిదా పత్రాన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వారి అభిప్రాయాలు తెలుసుకొనే నిమిత్తం పంపబడే అవకాశం ఉన్నది. సుస్థిరతతో కూడిన అభివృద్ధి, సాంఘిక న్యాయం, స్వావలంబన, యీ లక్ష్యాలను పై మౌలిక లక్ష్యాలు గురించి ప్రతిలో వివరించటం జరుగుతుంది.

అయిదవ ప్రణాళిక లక్ష్యాలు, స్వభావం గురించి ప్రాథమిక చర్చ జరిపే నిమిత్తం, అయిదవ ప్రణాళిక పరిమాణం గురించి చర్చ నిమిత్తం, జాతీయ అభివృద్ధి మండలి సమావేశం—ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల అనంతరం మొదటిసమావేశం—మే నెలలో జరుగుతుంది.

స్థూలంగా అయిదవ ప్రణాళిక పరిమాణాల గురించిన దృక్పథ పత్రం యీ చర్చల ఫలితంగాను, ప్రస్తుతం ప్రణాళిక సంఘంలో జరిగే అధ్యయనాల ఫలితంగాను 1972 సెప్టెంబరు 30వ తేదీకి సిద్ధం కాగలదని తెలుస్తున్నది.

—o:o—

బిటన్‌లో పెద్ద ఎత్తున పన్నుల తగ్గింపు

లండన్, మార్చి 22: పరిశ్రమలను ప్రోత్సహించి, ఐరోపా సమిష్టి విపణిలో ప్రవేశానికి బ్రిటన్‌ను సన్నద్ధం చేసేందుకు బ్రిటిష్ కన్సర్వేటివ్ ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ఎన్నడూ లేనంత పెద్ద ఎత్తున పన్నులను తగ్గించింది.

1972—73 ఆర్థిక సంవత్సరంలో బ్రిటన్ పన్నుల భారం 120 కోట్ల పౌండ్ల పన్నులు తగ్గిస్తున్నట్లు ఆర్థికమంత్రి శ్రీ ఆంటోనీ బార్బర్ ప్రకటించినప్పుడు కామన్స్ సభలో హర్షధ్వానాలు చెలరేగినవి.

తమకు జ్ఞప్తికి వున్నంత వరకు ఇంత పెద్ద ఎత్తున పన్నుల తగ్గింపు ఎన్నడూ జరగలేదని పన్నుల సలహాదారుల నిపుణులు చెప్పారు. ఐరోపా సమిష్టి మార్కెట్ పట్ల అనుకూల భావాలు కలిగిన పన్నుల శాసనాలలో నిపుణుడుగా పేరు పొందిన వ్యక్తిచే రూపొందించబడిన సంస్కరణతో కూడిన బడ్జెట్‌గా ఇది అభివర్ణించబడింది.

అచ్యుతరెడ్డికి అసెంబ్లీజోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 : మాజీ మంత్రి శ్రీ కె. అచ్యుతరెడ్డి మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర శాసనసభ మొన్న ఉదయం తీర్మానం చేసింది. ముఖ్యమంత్రి, సభానాయకుడు శ్రీ పి. వి. నరసింహారావు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, స్వర్గీయ అచ్యుతరెడ్డి లో తమకు గల సన్నిహితత్వాన్ని ప్రస్తావించారు. శ్రీ అచ్యుతరెడ్డి మృతి తమకు వ్యక్తిగతంగా ఎంతో కష్టమని ఆయన పేర్కొన్నారు. శ్రీ అచ్యుతరెడ్డితో తమకు 35 సంవత్సరాలుగా పరిచయం ఉన్నదనీ, ఆయన గొప్ప నిష్ఠాత్రుడని – ముఖ్యమంత్రి అభివర్ణించారు. కారు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉండి కూడా, పైళ్ళు తెప్పించి, విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చడానికి ఆయన కృషి చేశారనీ, యా విధంగా ఆయన తమ కార్యదక్షతను ప్రదర్శించు కున్నారనీ ముఖ్యమంత్రి అన్నారు.

సీపీఐ కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ దేవులపల్లి వీరభద్రం (ప్రసంగిస్తూ), శ్రీ అచ్యుతరెడ్డి జీవితాంతం ప్రజలోకు అంకిత మయ్యారని అన్నారు. ఆయన ఆకస్మిక మృతివల్ల రాష్ట్రానికి తీరని లోటు ఏర్పడిందని చెబుతూ, ఆయన కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు.

శ్రీ జుడ్డిసాటి వెంకటరావు (స్వ) మాట్లాడుతూ, స్వర్గీయ అచ్యుతరెడ్డి కార్యదక్షతకు జోహార్లర్పించారు.

శ్రీ పి. వి. కె. రావు (ఇం) (ప్రసంగిస్తూ), శ్రీ అచ్యుతరెడ్డి ఉదార స్వభావుని అన్నారు. ఆయన మృతితో రాష్ట్రం ఒక మంచి నాయకుని కోల్పోయిందన్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (కాం) మాట్లాడుతూ శ్రీ అచ్యుతరెడ్డి తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మృతి వల్ల తెలంగాణాలో ఒక రత్నం రాలిపోయిందన్నారు.

శ్రీ మేకారంగయ్యప్పారావు (కాం), మాట్లాడుతూ, శ్రీ అచ్యుతరెడ్డి జీవితాన్ని అభివర్ణించారు. నమ్మిన ఆశయాల కోసం నిర్భయంగా పోరాడే వ్యక్తి అని పేర్కొన్నారు.

మంత్రి శ్రీ ఎ. మహమ్మద్‌బాబు (ప్రసంగిస్తూ), స్వర్గీయ అచ్యుతరెడ్డి (ప్రజాసమస్యల పట్ల విశేష ఆసక్తితో వ్యవహరించారని, పోరాటాలలో ఆయన అగ్రగామి అని పేర్కొన్నారు.

మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు మాట్లాడుతూ, స్వర్గీయ అచ్యుతరెడ్డి ప్రజల వైపు లకు అనుగుణంగా వ్యవహరించిన వ్యక్తి అని జోహార్లర్పించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) మాట్లాడుతూ నిజాంసాగర్ ఆయకట్టు అభివృద్ధికి దుతూ శ్రీ అచ్యుతరెడ్డి తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మృతి వల్ల తెలంగాణాలో ఒక రత్నం రాలిపోయిందన్నారు.

శ్రీ మేకారంగయ్యప్పారావు (కాం), మాట్లాడుతూ, శ్రీ అచ్యుతరెడ్డి జీవితాన్ని అభివర్ణించారు. నమ్మిన ఆశయాల కోసం నిర్భయంగా పోరాడే వ్యక్తి అని పేర్కొన్నారు.

మంత్రి శ్రీ ఎ. మహమ్మద్‌బాబు (ప్రసంగిస్తూ), స్వర్గీయ అచ్యుతరెడ్డి (ప్రజల సమస్యల పట్ల విశేష ఆసక్తితో వ్యవహరించారని, పోరాటాలలో ఆయన అగ్రగామి అని పేర్కొన్నారు.

మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు మాట్లాడుతూ, స్వర్గీయ అచ్యుతరెడ్డి ప్రజల వైపులకు అనుగుణంగా వ్యవహరించిన వ్యక్తి అని జోహార్లర్పించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) మాట్లాడుతూ నిజాంసాగర్ ఆయకట్టు అభివృద్ధికి

(మిగతా 4 వ కాలంలో)

ఎరువులు, కిరోసిన్‌లపై పన్ను ఏమాత్రం ఉచితం కాదు

బడ్జెట్ పై చర్చలో పార్లమెంటు ఉభయసభలలో కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 24:మొన్న పార్లమెంటు ఉభయసభలలోను బడ్జెటుపై చర్చలో ప్రధానంగా సభ్యులు కిరోసిన్ పై నా, రసాయనిక ఎరువుల పై నా సుంకం విధింపు గురించి పునఃపరిశీలించవలసిందిగా కోరారు. ఈ సుంకాల వలన, సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి బాగా కష్టం కలుగుతుందని కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్ష సభ్యులు కూడా ఒకే విధమైన విమర్శ చేశారు.

ఆర్థికమంత్రి, కిరోసిన్‌పై అదనపు సుంకాన్ని విధించటానికి అసలు హేతువు లేదని పలువురు సభ్యులు వాదించారు. కొందరు వ్యాపారస్థులు చేసే కల్తీ నివారిస్తే, ప్రభుత్వం పేద ప్రజలను యీ విధంగా కష్టించడాలు అని పలువురు సభ్యులు పేర్కొన్నారు.

దీనివలన స్మెల్టరులు మూసివేయవలసిన ప్రమాదమేమి ప్రభుత్వం అరికట్టలేకపోతున్నదని బుజువు కాగలదని వారు వాదించారు.

రాజ్యసభలో బడ్జెటు పై మొన్న చర్చ ప్రారంభం అయింది.

లోక్‌సభలో మొన్న మూడవ రోజు చర్చ అంతా వాడీవేడిగా జరిగింది.

స్పీకర్ అబ్దుల్లాతో సంభాషించవలసిందిగా లోక్‌సభలో ఇండిపెండెంటు సభ్యులకు ప్రభుత్వాన్ని కోరారు.

భారత్‌నుంచి వేరుపడాలని కాశ్మీర్ వాసులు ఎవరూ అలోచన చేయటంలేదని, ఇప్పుడైనా అలోచన చేయాలని ఆయన పేర్కొని, భారత్‌లో కాశ్మీర్ చేరిక బలోచేసిన షేక్ అబ్దుల్లా మూడో అప్పీల్‌కోసం ఎదురుచూస్తున్నారని, ప్రకటించుకున్నారని, పుష్పా (స్వతంత్ర) అన్నారు. "ప్రజాస్వామ్యప్రతిపత్తి ఏ మేరకు పుంజుకుంటే అదే మాత్రమే ఆత్మ అయిన షేక్ అబ్దుల్లా కాశ్మీర్‌లో ఇటీవల ఎన్నికలు జరగాలని చేసిన ఆరోపణను పలువురు కాంగ్రెస్ సభ్యులు పలువురు సభలో గందరగోళం చెలరేగింది.

కాంగ్రెసు అధ్యక్షుడు పోడేటి శ్రీ పమిమోన్ గెలిచిన లోక్‌సభ మధ్యంతరఎన్నికలు జరగ కామ్రుడు ఆసెంబ్లీ ఎన్నికలు జరగ అని శ్రీ పమిమోన్ ఎట్లా అంటారు? అని, శ్రీ సైఫుద్దీన్ అబ్దుల్‌ఖాదర్ (కాం) ప్రశ్నించారు.

ఉపఖండంలో ప్రజల శ్రేయస్సుకు పరిస్థితిలో సుస్థిరత ఆవశ్యకం

సోవియట్ యూనియన్, ఆఫ్ఘనిస్తాన్ సంయుక్త ప్రకటనలో సూచన

మాస్కో, మార్చి 24 : భారత ఉపఖండంలో పరిస్థితిలోసుస్థిరత్వం ఏర్పడటం ఆవశ్యకం అని, మొన్న సోవియట్ యూనియన్ ఆఫ్ఘనిస్తాన్‌లు సూచించినవి.

సోవియట్‌యూనియన్‌లో ఆఫ్ఘనిస్తాన్ ప్రధాని శ్రీ అబ్దుల్ జహిర్ 8 రోజుల పర్యటన ముగించిన సందర్భంలో వెలువరించబడిన సంయుక్త ప్రకటనలో, భారత ఉపఖండం పరిస్థితిలోసుస్థిరత్వంవల్ల కొనటంజరిగితే ఆ ప్రాంతపు ప్రజలప్రయోజనాలకుఅనుకూలంగా ఉంటుందనీ, పరస్పరం ప్రయోజనకరమైన ఇరుగుపొరుగు సత్సంబంధాల అభివృద్ధికీ, సహకారానికి దోహదం కాగలదనీ పేర్కొనబడింది.

ఆఫ్ఘనిస్తాన్ ప్రధానమంత్రి మొన్న తాష్కెంట్ నుంచి కాబూల్‌కు బయలుదేరి వెళ్ళారు. ఆయన ఇక్కడకు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ ఫికర్ అలీ భుట్టో రాక ముందే వచ్చి, భుట్టో రావల్పిండిలో సంభాషణలు సాగిస్తూ ఉండగా, సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తూ ఉండి పోయారు.

ఉపఖండంలోని పరిస్థితి విషయంలో ముఖ్యంగా పాకిస్తాన్‌లో ఏర్పడే పరిణామాలపట్ల ఆఫ్ఘనిస్తాన్‌కు ఉన్న ఆసక్తిని మాస్కో ఎల్లప్పుడు గుర్తించటం చేత, శ్రీ భుట్టోతో జరిపిన సంభాషణల సారాంశాన్ని మాస్కో ఆఫ్ఘన్ ప్రధానికి తెలియ పరిచినట్లు భావించబడుతున్నది.

గత డిసెంబర్‌లో భారత్—పాక్ సంపూర్ణ యుద్ధం జరుగుతున్నప్పుడు,మాస్కో అధికారులు ఆఫ్ఘనిస్తాన్ రాజుతో సంభాషణలు జరిపారు.

ఆ ప్రాంతంలో శాంతి సుస్థిరతల ఆవశ్యకతను మాస్కోతో పాటు ఆఫ్ఘనిస్తాన్ కూడా గుర్తించినట్లు భారత్, పాక్, సోవియట్ యూనియన్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు ప్రాంతీయ ఆర్థిక సహకారం పెంపొందించుకోవాలన్న లక్ష్యాన్ని కూడా, మాస్కోవారే ఆఫ్ఘనిస్తాన్ కూడా వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

ఈ సమానమైన, అనుకూలను ప్రతిబింబించే విధంగా, సంయుక్త ప్రకటనలో "ఆసియాలో శాంతి, భద్రతల పరిరక్షణకు ఆ ప్రాంతంలో అన్ని దేశాల సంయుక్త కృషి అవసరం అని పేర్కొనబడింది.

—o:o—

చలసాని హత్య కేసు : మండలిలో ప్రస్తావన

హైదరాబాదు, మార్చి 24 : శాసన మండలి బడ్జెటు సమావేశం నిమిత్తం మొన్న సమావేశం అయినప్పుడు, విజయవాడలో నడి బజారులో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ చలసాని వెంకటరత్నం గత వారాంతంలో హత్యగావించబడిన సంగతి ప్రస్తావనకు వచ్చింది.

ఈ హత్య గురించి చర్చ జరుపుటకు సభ మామూలు కార్యక్రమాన్ని వాయిదా వేయాలని శ్రీ వై. వి. కృష్ణారావు (సి. పి. ఐ) కోరారు.

తీర్మానం ప్రవేశపెట్టుటకు అనుమతి ఇవ్వటం గురించి ప్రభుత్వం ఏమి చెపుతుందో వినిన మీదట తమ రూలింగ్ ఇవ్వగలమనీ, అధ్యక్ష స్థానంలో ఉన్న ఉపాధ్యక్షుడు శ్రీ ముకుస్వర్‌షా, పేర్కొన్నారు.

తిరిగి యీ సభ మార్చి 24వ సమావేశం అయినప్పుడు, యీ కేసు గురించిన అంశాలను తాము తెలియ జేయగలమని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పేర్కొన్నారు.

7వ కాలం తరువాయి

స్వర్గీయ అచ్యుతరెడ్డి చేసిన కృషిని స్మరించారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (ఎన్. టి. పి. ఎస్) మాట్లాడుతూ, స్వర్గీయ అచ్యుతరెడ్డి గొప్ప స్వాతంత్ర్యయోధుడని జోహార్లర్పించారు.

మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ప్రసంగిస్తూ, కాంగ్రెసు పార్టీకి సహకార రంగానికి స్వర్గీయ అచ్యుతరెడ్డి చేసిన సేవలకు జోహార్లర్పించారు.

శ్రీయుతులు చీకటి పరశురామనాయుడు (ఇండి), డి. వెంకటేశం (ఇం), కాజరామనాథం (కాం), ఎం. వోంకార్ (అతి.క), టి. పురుషోత్తమరావు (ఎన్. టి. పి. ఎస్), వెంకటయ్య (ఇం), మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్, శ్రీమతి కమలమ్మ (కాం), శ్రీయుతులు కె. వి. కేశవులు (కాం), ఎట్ల గోపయ్య, యాదంచెన్నయ్య (కాం), రజబాలి (ని.క) ప్రభృతులు స్వర్గీయ అచ్యుతరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు.

సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ, సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవించారు. నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో స్వర్గీయ అచ్యుతరెడ్డి ప్రముఖ పాత్ర వహించారని సభాపతి అన్నారు. స్వర్గీయ అచ్యుతరెడ్డి స్వాతంత్ర్య యోధుడు, ఉత్తమ పార్లమెంటేరియన్ అని సభాపతి ప్రశంసించారు. సహకార రంగానికి ఆయన అమోఘమైన సేవ చేశారని, స్వల్పకాలమైనా మంత్రిగా పరిపాలనా దక్షతను ప్రదర్శించారని సభాపతి తెలిపారు.

అనంతరం శ్రీ అచ్యుతరెడ్డి ఆత్మశాంతికి సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు.

రు 2న్నర లక్షల విలువచేసే బియ్యం, ధాన్యం స్వాధీనం

నెల్లూరు,కోవూరుమిల్లులపై నిఘావిభాగంచర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 : పౌర సరఫరాల శాఖకు చెందిన నిఘా విభాగం వారు గత సోమవారం నాడు నెల్లూరు, కోవూరుల లోని రెండు మిల్లులపై దాడి జరిపి, రు. 2.5 లక్షలు విలువచేసే 2600 క్వింటాళ్ల బియ్యం, ధాన్యం స్వాధీనం చేసుకున్నారు.

మద్రాసు సరిహద్దు వీధుగా ఆంధ్రాష్టోంగ వ్యాపారం జరిపే వ్యక్తులకు ఈ మిల్లులు బియ్యం సరఫరా చేస్తున్నదని పోలీసు సూపరింటెండెంట్ (నిఘా) శ్రీ జి. గురునాథరావు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల వర్తకుల లైసెన్సింగ్ ఉత్తర్వు ఉల్లంఘించబడినట్లుగా ఈ దాడులలో కనుగొనడం జరిగిందనీ, ఈ సందర్భంలో ఒక వర్తకునిఅరెస్టు చేయడంజరిగిందనీ, మరొక వ్యక్తి తప్పించుకు తిరుగుతున్నాడనీ ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల వర్తకుల లైసెన్సింగ్ ఉత్తర్వు, నిత్యావసర వస్తువుల క్రింద ఈ ఆర్డినెన్సు యావత్తు అప్పు చేయడానికి చర్య తీసుకుంటున్నారు.

అదేరోజున జరిగిన మరొక దాడిలో నగరంలో ఒక కిరోసిన్ వర్తకుని అరెస్టు చేసి, 1965 ఆంధ్రప్రదేశ్ కిరోసిన్ లైసెన్సింగ్, సంపదీ ఉత్తర్వు ఉల్లంఘించినందుకు అతని వద్ద ఉన్న 18360 లీటర్ల కిరోసిన్ స్వాధీనం చేసుకున్నారు.

రాజ్యసభకు 12 రాష్ట్రాల నుంచి ద్వైవార్షిక ఎన్నికలు

రాష్ట్రపతిచే ప్రకటన జారీ

న్యూఢిల్లీ, మార్చి 24: 12 రాష్ట్రాల నుంచి ఒక కేంద్ర పాలిత ప్రాంతం (ఢిల్లీ) నుంచి రాజ్యసభకు జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్రపతి ఒక ప్రకటన జారీ చేశారు. ఏప్రిల్ 8 వ తేదీనమొత్తం 44 సీట్లకు పోలింగ్ జరుగుతుంది.

నాలుగురాష్ట్రాలలో— ఉత్తరప్రదేశ్,తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్రలలో— ఇది వరకే ద్వైవార్షిక ఎన్నికల కార్యక్రమం ప్రారంభమైంది. ఈ నాలుగు రాష్ట్రాలలో ఏప్రిల్ 1 వ తేదీన పోలింగ్ పూర్తి అవుతుంది.

మొన్న ప్రకటన 12 రాష్ట్రాలకు, ఢిల్లీకి తేదీలను నిర్ణయించింది. నామినేషన్ల దాఖలు చేసుకోవడానికి చివరితేదీ— మార్చి 29, నామినేషన్ల పరిశీలన మార్చి— 30, ఉపసంహరణ గడువు— ఏప్రిల్ 1, పోలింగ్ ఏప్రిల్— 8.

ఆయా రాష్ట్రాల నుంచి ఎన్నిక కావలసిన సభ్యుల సంఖ్యా వివరణ: ఆంధ్రప్రదేశ్ 6, అస్సాం 3, బీహార్ 7, గుజరాత్ 4, హర్యానా 2, హిమాచల్‌ప్రదేశ్ 1, మధ్యప్రదేశ్ 5, మణిపూర్ 1, మైసూర్ 4, పంజాబ్ 2, రాజస్థాన్ 3, పశ్చిమబెంగాల్ 5, ఢిల్లీ— కేంద్రపాలిత ప్రాంతం 1.

పోలాండ్, హంగరీలతో దౌత్య సంబంధాల పునరుద్ధరణ

పాక్ ప్రభుత్వం ప్రకటన

ఇస్లామాబాద్, మార్చి 24 : పోలండ్, హంగరీలతో దౌత్య సంబంధాలను పాకిస్తాన్ తిరిగి నెలకొల్పుకొంటుందని ప్రభుత్వం మొన్న ప్రకటించింది.

ఆ రెండు దేశాలూ బంగ్లాదేశ్‌ను గుర్తించిన దరిమిలా, వాటితో పాకిస్తాన్ దౌత్య సంబంధాలను తోడ తెగతెంపులు చేసుకోవడం జరిగింది.

మంత్రివర్గం

శ్రీనగర్, మార్చి 24: నిన్న ఇక్కడ ప్రమాణ స్వీకారం చేసిన మధ్యప్రదేశ్ నూతన మంత్రివర్గంలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి కాక పదిమంది సభ్యులు ఉన్నారు.

శ్రీ సేథి మొన్న ఢిల్లీనుంచి తిరిగి రాగానే గవర్నర్ శ్రీ ఎస్. ఎన్. పీన్మాను కలుసుకుని తన మంత్రివర్గ సహచరుల జాబితాను సమర్పించారు. వీరిలో నలుగురు కాబినెట్ మంత్రులు, ఐదుగురు సహాయ మంత్రులు, ఒక ఉపముఖ్యమంత్రి ఉన్నారు.

కాబినెట్ మంత్రులు: శ్రీయుతులు ఎస్. ఎన్. ఎస్. ముస్రాన్, వసంతరావ్ యూయ్‌కే, కిశోర్‌లాల్‌శుక్లా, వి. పి. తివారీ.

సహాయ మంత్రులు: శ్రీ మహమ్మద్ బషీర్‌ఖాన్, కుమారి విమలావర్మ, శ్రీ అఘోలోక్‌చంద్‌ఖాజెర్, డా. తుమన్‌లాల్, శ్రీ రాజ విజయప్రతాప్‌సింగ్.

ఉపముఖ్యమంత్రి: శ్రీ ఉమ్‌రావ్‌సింగ్.

బ్యాంకుల ఉద్యోగుల రెండు గంటల సమ్మె

విజయవాడ, మార్చి 24 : మొన్న యిక్కడ బ్యాంకుల ఉద్యోగులందరు రెండు గంటల సేపు సమ్మె చేశారు. సమ్మె చేసిన రెండు గంటలకు ముందు, తరువాత కూడా ఒక్క ఆంధ్ర బ్యాంకులో తప్ప మిగతా బ్యాంకు బ్రాంచీలలో నిమిమామూలుగానే జరిగింది. ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు యింకా సమ్మె కొనసాగిస్తూనే ఉన్నారు. స్టేటు బ్యాంకు మెయిన్ బ్రాంచిలో రెండు యూనియన్‌లకు చెందిన ఉద్యోగులు మొన్న పనికి హాజరైనారు. మొన్న జరిగిన సమ్మెకు ముందు పని బాగా జరుగుకుగా జరిగింది. ఒకాయి పనంతా ఇపుడు పూర్తి చేస్తున్నారు. పెద్ద పెద్ద చెక్కులు, డ్రాఫ్టులు యిపుడు డబ్బుగా మార్చుకోకుండా కల్గుకున్నారు. ఆమెన్నటిరోజు కొన్ని లక్షల రూపాయల వ్యాపారం బ్యాంకులో జరిగింది.



గంటల పంచాంగం

శ్రీ పరీధావి సంవత్సర చైత్ర శుద్ధ ఏకాదశి
1972వ సం. మార్చి 25 బుధవారం
సూ: ఉ. ఏకాదశి: రా. 7.20, సూర్యుడు: ఉ. 6.17, సూర్యాస్తమయం: రా. 7.50 మొదలు 9.32 వరకు.

1972వ సం. మార్చి 26 ఆదివారం
తిథి: ఉ. ద్వాదశి: రా. 8.24, నక్షత్రం: ఉ. 7.42, సూర్యాస్తమయం: రా. 8.37 మొదలు 10.20 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొనరించిన
నరవర యుత్సాహము తన మనంబునకు దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మప్రథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి సం. చైత్ర శుద్ధ ఏకాదశి శనివారం

ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక బడ్జెట్

—:o:—

1972-73 ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు రాష్ట్ర శాసనసభకు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో పెద్ద విశేషాలు ఏమీ లేవు. ప్రభుత్వం యొక్క, తద్వారా రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి వివరించబడింది. ఈ పరిస్థితిలో అతికష్టమైనవిషయం వోవర్ డ్రాఫ్ట్‌ల విషయం. ఆ విషయాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి క్షుణ్ణంగా వివరించారు. ఇది అవగా—ఈ వోవర్ డ్రాఫ్ట్ సమస్య కొత్తది కాదు. అయితే ఇప్పుడు తీవ్రం అయింది. ఇందుకుగల కారణాలు ఏమైనా కావచ్చు. కాని మద్యనిషేధాన్ని ఎత్తివేసిన తర్వాత ఈస్థితి కొంత వరకు కాకపోతే కొంతవరకైనా తగ్గుతుందని అనుకున్నారు. ఆ నిషేధం రద్దువల్ల రాష్ట్ర ప్రభుత్వంయొక్క ఆదాయం అంతకు పూర్వంకంటె పెరిగింది. కాని వోవర్ డ్రాఫ్ట్ తగ్గలేదు. అదికూడా పెరిగింది.

దీనినిబట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దడంలో ఎక్కడో లోపం వున్నదని ఎవరికైనా అనిపిస్తుంది. ఈ తీసుకున్న వోవర్ డ్రాఫ్ట్‌లు అభివృద్ధి పనుల నిర్వహణకు తీసుకున్నవి అయి వుండవచ్చు; కొన్ని ప్రణాళికేతర కార్యక్రమాలకు తీసుకున్నవి అయి వుండవచ్చు. ఏమైతే ఏమి రాష్ట్ర ఆర్థిక మంత్రి అన్నట్లు — దురదృష్టవశాత్తు ఈ వోవర్ డ్రాఫ్ట్ పెరుగుతూనే వస్తున్నది. అది పెరిగి పెరిగి 1971-72 చివరికి—ప్రణాళికా సంఘంవారితో చర్చలలో ఒప్పుకున్న మొత్తంకన్నా రు. 9 కోట్లు అధికమై 79 కోట్ల 76 లక్షల దగ్గర వుంది.

ఈ వోవర్ డ్రాఫ్ట్‌లను రహితం చేసేందుకు కేంద్ర ఆర్థికమంత్రి ఒక పథకం ప్రకటించారు. దాని ప్రకారం 1972-73 లో ఆ మొత్తంలో 15 శాతం వరకు తీర్చివెయ్యాలి. ఆ పనిచేస్తే ప్రజల నుంచి ఎక్కువ మొత్తాలు అప్పులు తీసుకునే అవకాశాన్ని రాష్ట్రప్రభుత్వాలికి వదులుతారు. ఈ పద్ధతి క్రింద 1972-73 లో దాదాపు 25 కోట్ల రూపాయల వరకు విపణి రుణాలు సాధిద్దామని రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుంది. అది గూడా అప్పే.

రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి ఇట్లావుంది. అందుచేత ఆర్థికమంత్రి రెవిన్యూ భాతాలో ప్రణాళికేతరమైన ఖర్చులను 1971-72 స్థాయిలో బిగించి, ఆ భాతాలో 12 కోట్ల 94 లక్షల రూపాయలదాకా మిగులు తేల్చారు. అయితే ఇంగువల్ల ప్రస్తుతానికి బడ్జెట్‌కో మొత్తం లోటుకు కలిగిన నిముసుబాటు అవ్వేలేదు. అంతేగాక 1982-73 చివరకు వోవర్ డ్రాఫ్ట్ సికరపుస్థితి 118 కోట్ల 30 లక్షలుగా వుంటుందని ఆర్థిక మంత్రి సభవారికి జ్ఞాపకం చేశారు. ఇందులో కేంద్రం అప్పు మొదలైనవి చెల్లించడానికి 70 కోట్ల 80 లక్షలు పోతుంది. అప్పుడు గూడా రాష్ట్రం 47 కోట్ల 50 లక్షల మేరకు ఏ విధంగానైనా తగిన పనులు చూచుకోవలసిన అవసరం ఏర్పడుతున్నది.

ఈ అవసరమైన మొత్తాన్ని సమకూర్చుకునేందుకు తాము అనుసరించనున్న కొన్ని మార్గాలను ఆర్థికమంత్రి తమ బడ్జెట్ ప్రసంగంలో సూచించి వున్నారు. ప్రణాళికాసంఘంవారు — ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తమ వార్షిక ప్రణాళికలకు ద్రవ్యాధారాల సేకరణ విషయంలో గట్టి కృషి చేయవలసి వున్నదని అడిగినంటే చెబుతూనే వున్నారు. ఇప్పుడు రాష్ట్రం — రాష్ట్రం అవసరాలకు తగినట్లు వార్షిక ప్రణాళికను వేసుకొని అమలుపరచాలి అన్నా, ఇంకా తక్కువంగల బాధ్యతలను నిర్వహించాలి అన్నా, ఎక్కువ స్థాయిలోనే ఈ ద్రవ్యాధారాల సేకరణ కోసం కృషి చేయవలసి వుంటుంది.

అయితే ఇక్కడ ఒక్క విషయాన్ని గుర్తించాలి. దేశంలో కొన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెంది, కొన్ని రాష్ట్రాలు వెనకబడి ఉంటున్నాయి. రాష్ట్రప్రభుత్వాలయొక్క ఆదాయ వ్యయాలలో ఈ అభివృద్ధిలోని వ్యత్యాసాలయొక్క ప్రభావం కన్పిస్తూనేవుంది. వోవర్ డ్రాఫ్ట్‌లు ఏయే రాష్ట్రాలు ఎక్కువగా తీసుకొనవలసిన అవసరం ఏర్పడుతున్నదీ పరిశీలించినా; ఈ విషయం కొంత వరకు బోధపడుతుంది. అంతేగాక, రెవిన్యూ భాతాను కొన్ని కొన్ని ఖర్చులు పెరగడానికి కేంద్రము, రాష్ట్రాలమధ్య, ముఖ్యంగా సిబ్బందికి జీత కోతాల వ్యవహారం దగ్గర పొంతన అప్పుడే వుండటం లేదు. ఇది రాష్ట్రాలకు పెద్ద కష్టాన్ని తెచ్చిపెడుతూ వున్నది. ఈ విషయం కేంద్రం తాను పట్టించుకొనక వ్యవహరిస్తూ వున్నందువల్ల రాష్ట్రాలు నానా చిక్కుల్లో పడుతున్నాయి. అందువల్లనే ఇచ్చట కేంద్ర, రాష్ట్ర అర్థికసంబంధాలు, అధికారాలు గురించి సమీక్ష అవసరం అవుతున్నది.

ఈ సందర్భంలో ఇంకో విషయాన్నికూడా గమనించవలసివుంది. ఆంధ్రప్రదేశ్ తరచు అనావృష్టికో లేక వరద దెబ్బకో గురికావలసి వస్తూవుంది. ఇందువల్ల కలిగే నష్టాలను, కష్టాలను చెప్పవలసిన పనిలేదు. ఇటువంటి కష్టనష్టాల విచారణ విషయంలో బాధ్యత అంతా రాష్ట్రాలదే అని కేంద్రము, కేంద్రం సహాయం లేనిదే పనులు జరగడం కష్టం అని రాష్ట్రాలూ కూర్చుంటే, అసలు కష్టాలు నివారణ కావు. ఇందుకు ఏదో ఒక పద్ధతిని అక్కడ కుదుర్చుకోవలసి వుంది. ప్రణాళికా పద్ధతిలో లోపం వల్ల రాష్ట్రాల అభివృద్ధులలోవ్యత్యాసాలు వచ్చినప్పుడు—ఆ వ్యత్యాసాల వలన వెనకబడివున్న రాష్ట్రాల విషయంలో కేంద్రం తన బాధ్యత అను గాలికి దులిపివేసుకొని లాభం లేదు. వెనకబడిన రాష్ట్రాలపట్ల తన బాధ్యతలేమో కేంద్రం గుర్తెరిగి, అందుకు తగిన ఏర్పాట్లను విధిగా రూపొందించవలసి వుంటుంది.

—:o:—

విద్యుచ్ఛక్తి సమస్యలు

దేశంలో విద్యుచ్ఛక్తి వ్యవహారం ఒక సమస్యగా ఏర్పడుతున్నది. కొన్ని రాష్ట్రాలు ముందు జాగ్రత్తపడి, విద్యుదుత్పత్తి కార్యక్రమాలు బాగా చేసుకొని, ఆ పరుకును బాగా ఉత్పత్తి చేస్తున్నాయి. కొన్ని చోట్ల కేంద్రమే ముందుకు వచ్చి విద్యుదుత్పాదక పథకాలను, అణు విద్యుదుత్పాదక కేంద్రాలను నెలకొల్పి కొంత పని చేస్తున్నది. అయితే ఈ కేంద్రం పథకాల గురించి తగిన ఏర్పాట్లు లేనికారణం చేత ఒక రాష్ట్రంలో కేంద్ర రంగంలో ఒక రకమైన విద్యుదుత్పాదక కేంద్రాన్ని పెట్టినప్పుడు ఆ పరిసరాల లోని రాష్ట్రాలకు ఆ ప్రాజెక్టులో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి మొత్తంలో వాటాలు ఏ విధంగా ఉండాలి, పంపిణీ విషయం ఎట్లా జరగాలి అన్నది సమస్య అయిపోతున్నది. ఇటువంటి విషయాలలో ఆ ప్రాజెక్టు ఉన్న రాష్ట్రం అధికారం కన్నా, కేంద్రం అధికారమే చెల్లాలన్నది నిర్వివాదమైన విషయం. అయినా తగాదాలు ఏర్పడుతున్నాయి.

పోతే విద్యుచ్ఛక్తిని అవసరాలకు మించి ఉత్పత్తి చేస్తున్న కొన్ని రాష్ట్రాలు విద్యుచ్ఛక్తి వ్యాపారం చేస్తున్నాయి. విద్యుచ్ఛక్తి హానీ హానీ అయిన రాష్ట్రాలు కుటిల పడుతున్నాయి. దేశంలో నేమి, రాష్ట్రాలలోనేమి, అభివృద్ధికి విద్యుచ్ఛక్తి అధిష్ఠాన ద్రవ్యం గనుక, ప్రణాళికలలోని ఈ వ్యత్యాసాలు, ఉత్పత్తిలోని ఈ తారతమ్యాలు రాష్ట్రాల మధ్య అభివృద్ధిలోగూడా వ్యత్యాసాలను పెంచుతున్నాయి. విద్యుచ్ఛక్తి రేట్లలో రాష్ట్రానికి రాష్ట్రానికి తేడా ఉంటున్నది. ఇరుగు పొరుగు రాష్ట్రాలలో రేట్లలో తేడాలు ఉన్నప్పుడు ఏర్పడే సమస్యలు బాధాకరంగా ఉంటాయి.

ఇటువంటి అవ్యవస్థని తొలగించేందుకు కేంద్ర విద్యుత్ ఉత్పాదక సంస్థను పెట్టాలని కేంద్రంవారు ఆలోచిస్తున్నారు. ఇప్పటికి కేంద్రం కట్టిన, కట్ట, సంకల్పించిన విద్యుత్, అణు విద్యుత్ కేంద్రాలలో ఉత్పత్తి విషయం ఒక్క పంథాను ఏర్పాటు చేయ గలిగితే, అప్పుడు ఉత్పాదక సంస్థ ఆలోచన సంగతి సార్థకం అవుతుంది.

అదీగాక విద్యుచ్ఛక్తి వాడకం విషయంలో గూడా అవసరాలను గురించి మదింపులు దేశపరిస్థితిని, ప్రజలలో అభివృద్ధిఫల అనుభవ కాంక్షను ఎరిగి వస్తుస్థితిదృష్ట్యా జరుగుతున్నట్లు తోచదు. ఈ విషయాన్ని ఇటీవల రాజ్యసభలో కేంద్ర జలవిద్యుత్‌శాఖా మంత్రి డా. కె. ఎల్. రావే వివరించి ఉన్నారు. ఆ మదింపులో తేడా కాస్తా కూస్తాగా లేదు. దాదాపు వందశాతంగా ఉండి కన్పిస్తున్నది. ఇక ఈ విషయాన్ని ఎవరికి వారే అర్థం చేసుకోవచ్చు.

దేశంలో విద్యుత్ ఉత్పత్తి స్థితిని, దాని అవసరాలను బట్టి చూస్తే ఈవిషయంలో కేంద్రము, రాష్ట్రాలుగూడా పరిస్థితి తెలిసి, పనిచేయవలసిన అవసరం స్పష్టంగా కన్పిస్తున్నది. ఇక్కడ ఇప్పుడు రేట్లు మొదలైన విషయాలకన్నా; విద్యుచ్ఛక్తి అధికంగా ఉత్పత్తి అయ్యేట్లు చూడటం ముఖ్యమైన విషయం అని కళ్ళకు కన్పిస్తూనే ఉంది. అయితే కొన్ని కొన్ని రాష్ట్రాలలో విద్యుదుత్పాదక కార్యక్రమాలు అనేక కారణాలవలన పిల్లి మొగ్గలు వేస్తున్నాయి.

ఇటువంటి పరిస్థితిని ముందు చక్కబెట్టుకోవలసి ఉంటుంది. అంతేగాక విద్యుదుత్పత్తిలో గూడా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం రాష్ట్ర కనీస అవసరాలకు తగినట్లు ఆ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకోగల వెసులుబాట్లు ఏర్పాటు కావాలి. అప్పుడే కేంద్ర ఉత్పాదక సంస్థ వంటివి పని చేస్తాయి. అట్లా కాని పక్షంలో అక్కడ ఇంకో రకమైన అవ్యవస్థ ఏర్పడగల అవకాశం ఉంది.

పశ్చిమబెంగాల్‌లో వివిధ పార్టీలకు పోలైన ఓట్లు, లభించిన సీట్లు

మొత్తం సీట్లు :—280.
మొత్తం ఓటర్లు :—2,27,01,070.
పోలయిన ఓట్లు :—1,37,18,535
చెల్లని ఓట్లు :—2,83,850

పార్టీలు	పోటీకోసం స్థానాలు	గెలిచిన స్థానాలు	పోలుచేసుకున్న ఓట్లు	శాతం
కాంగ్రెసు	237	216	65,71,648	49.80
సి.పి.ఎం. (మార్క్సిస్ట్)	208	14	36,48,502	26.00
సి. పి. ఐ.	41	35	17,41,434	12.00
ఫార్వర్డ్ బ్లాక్	19	0	2,30,235	2.07
ఆర్. ఎస్. పి.	17	3	2,85,985	2.10
ఎస్.యు. సి.	13	1	2,33,276	2.08
కాంగ్రెసు (సంస్థ)	64	2	1,86,044	1.51
ముస్లింలీగ్	30	1	1,24,866	1.40
సోషలిస్టు పార్టీ	22	0	1,09,062	0.85
జనసంఘ్	16	0	25,149	0.10
ఇండిపెండెంట్లు మరియు ఇతరులు	146	8	2,78,484	2.09

మైసూరు మంత్రుల సంఖ్య 22కు పెరుగుదల

సిద్ధ వీరప్ప సహా మరో 19 మంది చేరిక

బెంగుళూరు, మార్చి 24: నిన్న సాయంకాలం మరో పదిమంది మంత్రులు, ఛాయిమంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయడంతో మైసూరు మంత్రివర్గం సంఖ్య 22కు పెరిగింది. వీరిలో నలుగురు అనుభవం గల రాజకీయవేత్తలు, సోషలిజానికి కట్టుబడిన కొత్తవారు కూడా ఉన్నారు.

రెండవ జట్టు మంత్రుల చేత గవర్నర్ శ్రీ సుఖాడియా నిన్న పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఉర్స్, మరో ఇద్దరు మంత్రులు శ్రీ హెచ్. ఎం. చెన్నబసప్ప, శ్రీ కె. హెచ్. పాటిల్ ఈ నెల 20న పదవీస్వీకారం చేశారు.

పార్టీ నాయకత్వానికి పోటీ చేసిన శ్రీ హెచ్. సిద్ధవీరప్పను, సభాపతి పదవిని స్వీకరించవలసినదిగా మొదట కోరారు. కాని అందుకాయన నిరాకరించడంతో ఆయనను మంత్రిగా నియమించారు.

గత ఏడాది లోక్‌సభ మధ్యంతర ఎన్నికలకు ముందుపార్టీలోనివారిచే శ్రీ ఉర్సు తమమంత్రివర్గంలో చేర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ఒక రోజు ముందు అప్పటి సంస్థా కాంగ్రెసు మంత్రివర్గం నుంచి రాజీనామా ఇచ్చి, కొత్తకాంగ్రెసులోచేరిన మహమ్మదాలీ, వి. ఎల్. ఎ. పాటిల్, పుట్టస్వామిలకు ఉర్సు మంత్రివర్గంలో స్థానం ఇవ్వలేదు.

మంత్రివర్గంలోని శ్రీ ఉర్సు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. కృష్ణ రాష్ట్ర ఉభయ శాసనసభలలో ఏ ఒక్క దానిలోను సభ్యులు కారు. వీరు ఆరు నెలలలోగా ఏదో ఒక సభకు ఎన్నిక కావలసి ఉంది. సోషలిజానికి శ్రీ కృష్ణ కట్టుబడి ఉన్నారని, ఆయన నమర్థుడు కావడం వల్ల మంత్రివర్గంలోనికి తీసుకున్నామనీ శ్రీ ఉర్సు పత్రికలవారితో చెప్పారు.

ఎగువ సభనుంచి ఎవరినీ మంత్రివర్గంలోనికి తీసుకోదలుచుకోలేదని శ్రీ ఉర్సు మొదట చేసిన ప్రకటనను కట్టుబడితేనే ఉన్నారు. ఇంతవరకు చేరిన మంత్రులలో ఎగువ సభవారు ఎవరూ లేరు.

పరిపాలనలో మంచి అనుభవం గల మాజీ మంత్రులు శ్రీ చెన్న బసప్ప, శ్రీ సిద్ధవీరప్ప మంత్రులుగా చేరారు. మాజీ ఉపమంత్రులు శ్రీ బసవలింగప్ప, శ్రీ మల్లికార్జున నస్సామి కూడా మంత్రివర్గంలో ఉన్నారు.

శ్రీ అతీజా మాత్రం ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారం చేయగా, తక్కిన వారంతా కన్నడ భాషలో ప్రమాణం చేశారు.

మంత్రివర్గంలో ఒక్క మహిళ శ్రీమతి ఎల్. లాజరు మాత్రం స్థానం ఇచ్చారు.

ఇప్పుడు మంత్రివర్గంలోని 22 మంది లోను 13 మంది కాబినెట్ హోదాగల వారు, 9 మంది సహాయ మంత్రులు.

శ్రీ ఉర్సు హోం, సమాచారం, ప్రణాళిక, మేజర్ ఇరిగేషన్, సాధారణ పరిపాలనలను నిర్వహిస్తారు.

శ్రీ చెన్నబసప్పకు పబ్లిక్‌వర్క్స్, శ్రీ సిద్ధవీరప్పకు ఆరోగ్యం, శ్రీ కృష్ణకు వాణిజ్యం, పరిశ్రమలు శాఖలను కేటాయించారు.

శ్రీ సిద్ధవీరప్పను మంత్రివర్గంలో చేర్చుకోవాలన్న శ్రీ ఉర్సు నిర్ణయం పట్ల రాజకీయ పరిశీలకులు హర్షం తెలిపారు. అయితే కాంగ్రెసు పార్టీలో సమర్థులైన కొందరు మహిళలు ఉన్నప్పటికీ, వారికి ప్రాతినిధ్యం లేకపోవడం పట్ల పరిశీలకులు కొంత ఆశ్చర్యం తెందారు.

అయితే డిప్రెస్డ్ క్లాస్‌కు ప్రతినిధిగా ఒక్క మహిళను మాత్రం నియమించారు.

శాసనసభలకు జరిగిన ఎన్నికలు బూటకం

సంస్థా కాంగ్రెస్ విమర్శ: కొత్తకాంగ్రెస్‌పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు

న్యూఢిల్లీ, మార్చి 24: శాసనసభలకు ఇటీవల జరిగిన ఎన్నికలు బూటకమైనవనీ, ఫలితాలలో కుంభకోణం జరిపారనీ కొత్తకాంగ్రెసుపై సంస్థా కాంగ్రెసు ఆరోపించింది. ఎన్నికలు నిష్పక్షపాతమైన ఉద్దేశ్యాలు పూర్తి దర్యాప్తు జరపాలని కోరింది.

పార్టీ కార్యవర్గం రెండు రోజులుగా జరిపిన సమావేశం నిన్నటితో పూర్తయింది. ఎన్నికల ఫలితాలను గురించి రెండు రోజుల పాటు చర్చించి, సమర్పించిన నివేదికల తీర్మానాన్ని తయారు చేశారు. దీనిలో కొత్త కాంగ్రెసుపై అనేక ఆరోపణలు చేశారు. పరిపాలనా యంత్రాంగాన్ని వినియోగించుకొన్నారనీ, ఆకాశవాణిని వాడుకొనడంలో పక్షపాత వైఖరినీ అవలంబించారనీ, కంపెనీల నుంచి నిధులను వివేకతంగాను, నిర్దాక్షిణ్యంగాను సేకరించారనీ కొత్త కాంగ్రెసుపై ఆరోపణలు చేశారు.

ఇందువల్ల ఎన్నికలలో తమ పార్టీకి సమానావకాశాలు రాలేదనీ, అందుచేత తామంతో ఆశలు పెట్టుకున్న గుజరాత్, మైసూరు బిహార్, హర్యానాలలో దెబ్బతినడం జరిగిందనీ తీర్మానంలో పేర్కొన్నారు.

బూటకపు ఎన్నికల సవాల్‌ను ఎదుర్కొనడానికి సంఘటిత చర్య అవసరమని ప్రతిపక్షాలకు కార్యవర్గము విజ్ఞప్తి చేసింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ సాదిక్‌అలీ ఈ తీర్మానాన్ని విడుదల చేస్తూ, పద్నాలుగు లోగా పార్టీ ఎన్నికలను పూర్తి చేసి, తాము పదవినుంచి నైతికంగలమని చెప్పారు. ఇంతకు ముందే పార్టీ ఎన్నికలు జరపాలనుకొన్నా సాధ్యపడలేదనారు.

ఏప్రిల్‌నుంచి జూన్ వరకు పార్టీ సభ్యులను చేర్చింది, ఆ తర్వాత రెండు నెలలలో మా పార్టీ ఎన్నికలు జరపాలని తాము కృత నిశ్చయంతో ఉన్నామన్నారు.

1971 ఏప్రిల్‌లో బొంబాయిలో జరిగిన సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీ సాదిక్‌అలీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కొత్త అధ్యక్షుని ఎన్నిక అనంతరము మరల ఎ. ఐ. సి. సి. జరుగుతుంది. తమ పార్టీ పేరును మార్చాలే ఆలోచన ఏదీ లేదని శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

—:o:—

ఢాకాలో సమితి సహాయ కార్యక్రమాల నిర్వహణాధికారిగా రాబర్ట్ జాక్సన్ (ఆస్ట్రేలియన్)ను సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ నాల్డ్‌హీం నియమించారు. 1971 ఆగస్టు 24 నుంచి 72 ఫిబ్రవరి వరకు ఈ పదవిని వహించి దేశస్థుడు పాల్‌మార్క్‌హెన్రీ నిర్వహించారు.

బంగ్లాదేశ్‌లో ఎన్నికల సంఘంఏర్పాటుకుఉత్తర్వు

ఢాకా, మార్చి 24: బంగ్లాదేశ్‌లో ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన 1972 బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం ఉత్తర్వు" నిన్న జారీ అయింది.

అధ్యక్షుని ఉత్తర్వు ద్వారా పై ఉత్తర్వు అమలులోనికి వచ్చినట్లు బంగ్లాదేశ్ వార్తా సంస్థ తెలియజేసింది.

ఈ ఉత్తర్వు రీత్యా ఎన్నికల ప్రధానాధికారిని, ఇతర ఎన్నికల అధికారులను అధ్యక్షుడు నియమిస్తారు. ఈ అధికారుల ఉద్యోగ స్థితిగతులను కూడా అధ్యక్షుడే నిర్ణయిస్తారు.

ఎన్నికల సంఘం శాసనసభ ఎన్నికలకు అవసరమైన వోటర్ల జాబితాను తయారు చేసింది. ప్రతి ఏటా ఆ జాబితాను సవరిస్తుంది.

రాజ్యాంగ పరిషత్తు సభ్యుల సభ్యత్వం రద్దు ఉత్తర్వు

1972 బంగ్లాదేశ్ రాజ్యాంగ పరిషత్తు సభ్యుల (సభ్యత్వం రద్దు) ఉత్తర్వు నిన్న జారీ అయింది.

ఒక పార్టీ చేత నామినేట్ చేయబడిన రాజ్యాంగ పరిషత్తు సభ్యులు ఎవరయినా ఆ పార్టీకి రాజీనామా ఇచ్చినట్లయితేను లేదా ఆ పార్టీ ఆ సభ్యుడిని బహిష్కరించినట్లయితేను ఆ సభ్యుని సభ్యత్వం దానంతటదే రద్దవుతుంది.

రాజకీయ పక్షాలు సమర్థవంతంగా పనిచేయడంపైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పద్ధతి ఆధారపడి ఉన్నందువల్ల ఈ చర్యను తీసుకున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వు బంగ్లాదేశ్ అంతటికీ వర్తిస్తుంది. ఇది వెంటనే అమలులోకి వస్తుంది.

—:o:—

రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టు దక్షిణ మధ్యరైల్వేకు బదిలీ సమస్య

ఆందోళనకు విస్తృత కమిటీ ఏర్పాటు: మజ్దూర్ యూనియన్ నిరాహారదీక్ష కొనసాగింపు

విజయవాడ, మార్చి 24: రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టు పని నిర్వహణ భారాన్ని మళ్ళీ దక్షిణ మధ్యరైల్వేకు బదిలీచేయించటానికి తీవ్రంగా కృషి చేయటానికి యిక్కడ వివిధ సంఘాల ప్రతినిధులతో ఒక విస్తృత కమిటీ ఏర్పాటయింది.

ఇప్పటికి నాలుగు రోజులుగా రైల్వే మజ్దూర్ యూనియన్ తరపున రోజు రిలే నిరసన ఉపవాసవ్రతాలు సాగిస్తున్నారు. ఇక్కడికి విచ్చేసిన రైల్వే ఉత్పత్తాధికారులకు బ్రహ్మాండం ఎలక్ట్రికల్ లోకోషెడ్‌ను కూడా విజయవాడలో నెలకొల్పటానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది కాబట్టి రోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలని యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీ శ్రీహరి రావు ప్రకటిస్తున్నారు. యూనియన్ కార్యదర్శులు శ్రీయుతులు శ్రీహరిరావు, కె. ఎస్. ఎన్. మూర్తిగారలు పట్టణంలోని ఇతర కార్మిక యూనియన్లు, ప్రజాసంఘాల సంఘం యువజన ప్రముఖ సంస్థలు తాము చేస్తున్న న్యాయ కృషికి అండదండలుగా వుండాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు, తుని ప్రాంతాలకు సంబంధించిన 31 మంది నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

పట్టణ సోషలిస్టు పార్టీ కార్యదర్శి డా: దారపురెడ్డి జగన్నాథరావు కృష్ణాజిల్లా సోషలిస్టు పార్టీ కార్యదర్శి డా: నారాయణ ఒక ప్రకటన చేస్తూ మొదట్లో నిశ్చయించినట్లు యూ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యత దక్షిణ మధ్య రైల్వేకు బదిలీ చేయటానికి రైల్వే బోర్డుకు అభ్యంతర మేమిటోనని ప్రశ్నించారు. కేంద్రకార్యాలయాన్ని విజయవాడలో నెలకొల్పితే ముందుముందు విజయవాడ—విశాఖపట్టణం, విశాఖ—బళార్షా మార్గాల విద్యుద్దీకరణ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించటానికి అనుకూలంగా ఉంటుంది కదా! అని వారు పేర్కొన్నారు.

విజయవాడ సిటి కాంగ్రెసు అధ్యర్యాన ఏర్పాటు చేయబడ్డ యీ విస్తృత కమిటీలో కాంగ్రెసుయువజన్ కువ్వులు జి. ఎస్. టి. యు. సి. చేంబర్ ఆఫ్ కామర్సు, దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘ ప్రతినిధులున్నారు. ఈ సంఘం శాసన సభ్యులు డా: డి. రామారావు, ఆసిఫ్‌పాషా, యువజన్ కాంగ్రెస్ డా: జి. పూర్ణచంద్రరావు, సిటి ఆఫ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్.సందూ సాహెబ్, కార్యదర్శులు శ్రీయుతులు కోటి సుబ్రహ్మణ్యం, వై. వి. రామనరావునాయుడు సి. హెచ్. వెంకటరావు, మస్తాన్‌రావు, కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, జి. ఎస్. టి. యు. సి. నాయకులు శ్రీ రాంపిళ్ళ సయద్‌అప్పల స్వామి, చేంబర్‌ఆఫ్ కామర్సు అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, రైల్వేఉద్యోగుల సంఘ ప్రతినిధులు శ్రీయుతులు ఎం. రామజోగిరావు, ఎం. ఎల్. ఎన్. శాస్త్రి ఎల్. సాంబశివరావు, సూనియన్‌గారలు, విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులు బాబ్జీగారలు పక్షులుగా ఏర్పాటు అయింది.

చలపాని వెంకటరత్నం హత్య: కొరాటి వీరాంజనేయులు అరెస్ట్

విజయవాడ, మార్చి 24: ప్రముఖ మితవాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ చలపాని వెంకటరత్నంహత్యకేసు సందర్భంగా మరొక వ్యక్తిని పోలీసు అధికారులు అరెస్టు చేశారు.

కృష్ణాజిల్లాకు చెందిన కార్మికుడైన కొరాటి వీరాంజనేయులును నిన్నటి రోజు ఇబ్రహీంపట్టణంలో అరెస్టు చేశారు. మొన్నటి రోజు అరెస్టు చేసిన వ్యక్తితో సహా యిప్పటికి యీ హత్య సందర్భంగా లుద్దరిని అరెస్టు చేసినట్లు మిగతా 5 గురు పేరస్థులని చెప్పబడే వారి కోసం పోలీసు అధికారులు అన్వేషణలు గాలిస్తున్నారు.

దక్షిణ వియత్నాంతో భారత్ సంబంధాలు

(1వ పేజీ తరువాయి)

అంగీకరించిందని మంత్రి చెప్పారు.

అయితే బ్రేయిల్‌లో కూడా రాయబార సంబంధాలను పెట్టుకుంటారా అని శ్రీ ఎ. కె. మొహంతా ప్రశ్నించగా, మనం బ్రేజిల్‌ను గుర్తించామనీ, అంటే దాని అర్థం ప్రతి దేశంలోనూ రాయబారిని ఏర్పాటు చేసుకోవాలని రాదని జవాబు ఇచ్చారు.

తైవాన్‌లో పటిష్టమైన ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఇంతకాలంగా ఈ దేశాన్ని ఎందుకు గుర్తించలేదని డాక్టర్ భాయ్ మహదీర్ అడుగగా, తైవాన్‌కేగాక, చైనాకు కూడా పట్టుబడ్డమైన ప్రభుత్వం తమదే నని తైవాన్ ప్రభుత్వం వాదిస్తున్నదనీ, కాని పట్టుబడ్డమైన చైనా రిపబ్లిక్‌ను మాత్రమే భారతదేశం గుర్తించిందని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు. చైనా గాని, తైవాన్‌గాని రెండు చైనాలున్నాయని ఎప్పుడూ చెప్పలేదని, నిజమైన చైనా ఏదో గుర్తించుకోవలసిన బాధ్యతయనీ, ఈ విషయంలో మన వైఖరి స్పష్టంగానే ఉన్నదనీ అన్నారు.

దక్షిణ వియత్నాం వైఖరి దృష్ట్యా అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం నుంచి భారతదేశం ఉపసంహరించుకోరాదా అన్న శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించగా, సమీక్ష చేసిన సూచనను ప్రభుత్వము పరిశీలించగలదని విదేశాంగమంత్రి బదులు చెప్పారు.

దినఫలం

సూర్యోదయ వ్యవహారాలు: మార్చి 25 శనివారం—సాయంత్రం గం 7.20 వరకు తిథి మంచిది. తరువాత గడుచుచిదికాదు. ఉదయం గం 6.17 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 26 ఆదివారం—రాత్రి గం 8.24 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు: మార్చి 25 శనివారం సాయంత్రం గం 7.20 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం గం 6.17 వరకు నక్షత్రం మంచిది. మిత్రయోగం మంచిది. తరువాత మంచిదికాదు. మానవ యోగం మంచిది. 26 ఆదివారం—రాత్రి గం 8.24 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం 7.42 వరకు నక్షత్రం మంచిదికాదు. పక్షిరాజయోగం మంచిది కాదు. తరువాత సామాన్యం. ముద్గర యోగం మంచిదికాదు.

పశ్చిమమును, దుర్ముహూర్తమును శుభం నించుటలేదు.

జన్మదినఫలం: మార్చి 25—ఈ వారంలోపల వృత్తి వ్యాపారాల్లో మీ

బంగ్లాదేశ్‌కు పెద్దమొత్తాన ఆర్థిక సహాయం

సభ్యదేశాలకు ఐరోపా రాజ్యాల మండలి స్థాయీ సంఘం విజ్ఞప్తి

స్ట్రాట్‌బర్గ్, మార్చి 24 : బంగ్లాదేశ్‌కు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరుతూ ఐరోపా రాజ్యాల మండలి స్థాయీ సంఘం 21వ తేదీన ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానం మే నెలలో జరిగే మండలి పార్లమెంటరీ మహాసభ పరిశీలనకు వెడుతుంది.

బంగ్లాదేశ్ ప్రజలకోసం ఇచ్చే విరాళాల మొత్తాలను సభ్య దేశాలు వెంటనే పెంచాలని తీర్మానంలో విజ్ఞప్తి చేయడం జరిగింది.

ముఖ్యంగా కాందిశీకుల విషయంలో ఈ సహాయం వెంటనే అందాలని బంగ్లాదేశ్ పునర్నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని ఐరోపా ప్రభుత్వాలు పెద్ద ఎత్తున అందజేయాలని తీర్మానంలో తెలియజేశారు.

బంగ్లాదేశ్‌కు బదులు తూర్పు బెంగాల్ అనే మామూలు తీర్మానంలో చేర్పించడానికి టర్కీ ప్రతినిధులు చేసిన గట్టి ప్రయత్నాన్ని ఇతర దేశాల సభ్యులు గట్టిగా ప్రతిఘటించినట్లు తెలిసింది. ఈ మండలిలో 17 రాజ్యాలకు సభ్యత్వం ఉన్నది.

హంగరీ, బంగ్లాదేశ్ వాణిజ్య ఒప్పందం

వియన్నా, మార్చి 24 : హంగరీ, బంగ్లాదేశ్‌లు 364.5 లక్షల మేరకు స్వల్పకాలిక వాణిజ్యానికి సంబంధించిన ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి.

హంగరీ బంగ్లాదేశ్‌కు రైల్వే బోగీలు, శకటాలు, విద్యుత్ పరికరాలు, అవుషధాలు, మొదలయినవాటిని సరఫరా చేస్తుంది. బంగ్లాదేశ్ జనుపనారను, వస్త్రాలను, కలప ఉత్పత్తులను సరఫరా చేస్తుంది.

ఎయిర్ కండిషన్డ్ రైలు పెట్టెల రద్దు

రాజ్యసభలో భూపేష్‌గుప్తా సూచన

న్యూఢిల్లీ, మార్చి 24: రైళ్లలో ఫస్ట్ క్లాస్ ఎయిర్‌కండిషన్డ్ పెట్టెలు రద్దు చేయాలని సి. పి. ఐ. సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా నేడు రాజ్యసభలో సూచించారు.

రైల్వేల ద్రవ్య వినియోగం బిల్లుపై చర్చలో మాట్లాడుతూ, శ్రీ గుప్తా మాట్లాడుతూ, ఈ ఎయిర్‌కండిషన్డ్ పెట్టెలకు ఇంత పెద్ద మొత్తాలు ఖర్చు పెట్టడం సబబు కాదన్నారు.

ప్రధాని పదిహేనో ఇచ్చినట్లు కలకత్తాలో 'మార్టిన్‌నైట్ రైల్వేస్'ను పునరుద్ధరించవలసిందిగా ఆయన కోరారు.

గుంతకల్, దాదర్‌ల మధ్య 3వ తరగతి స్లీపర్ కోచి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24: ప్రయాణికుల సౌకర్యార్థం గుంతకల్, దాదర్ స్టేషన్‌ల మధ్య మద్రాసు దాదర్ ఎక్స్‌ప్రెస్‌కు వారానికి మూడు రోజులు మూడవ తరగతి రెండు అంచెల స్లీపర్ కోచిని జతపరుస్తారు.

దక్షిణ మధ్య రైల్వే ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేసింది.

1972 ఏప్రిల్ 3 వ తేదీనుంచి సోమవారం, బుధవారం, శుక్రవారంనాడు గుంతకల్ నుంచి ఈ స్లీపర్‌కోచిని నడుపుతారు. 1972 ఏప్రిల్ 5 నుంచి ఆదివారాలు, బుధవారాలు, శుక్రవారాలనాడు దాదర్‌నుంచి ఈ స్లీపర్‌కోచిని నడుపుతారు. మద్రాసు—దాదర్ ఎక్స్‌ప్రెస్‌కు ఇదివరకే జతపరచబడిన రెండు మూడవతరగతి బోగీలలో ఒకదానికి బదులు ఈ స్లీపర్‌కోచిని ప్రవేశపెడుతున్నారు. వారంలోని మిగతా నాలుగు రోజులలో మూడవ తరగతి కోచీ మామూలుగానే ఉంటుంది.

దక్షిణ మధ్య రైల్వే వారు సికింద్రాబాద్ బొంబాయిల మధ్య నడిచే 31/32ఎక్స్‌ప్రెస్ రైలులో వారానికి రెండు రోజులపాటు పాక్షికంగా ఎయిర్ కండిషన్‌చేయబడిన కోచిని నడుపుతారు 1972 ఏప్రిల్ 5 నుంచి ప్రతి బుధవారం, ప్రతి శనివారం సికింద్రాబాద్‌లోను 1972 ఏప్రిల్ నాల్గవ తేదీ నుంచి ప్రతి మరియు శనివారం ప్రతి శుక్రవారం బొంబాయిలోను ఈ బోగీని తగిలిస్తారు. ఇది 1972 జూన్ నెలాఖరు వరకు నడుపబడుతుంది.

పాకిస్తాన్ ప్రజలకు భుట్టో సందేశం

న్యూఢిల్లీ, మార్చి 24 : పాకిస్తాన్ తాను పడిన సంక్షోభం నుంచి బయటపడుతున్నదని, అయితే ఆ క్లిష్ట స్థితి ఇంకా సాగుతూనే ఉన్నదని అధ్యక్షుడు భుట్టో అన్నారు.

పాకిస్తాన్ జాతీయ దినం సందర్భంగా ఇచ్చిన ఒక సందేశంలో ఆయన— దేశం ముందుకు కదులుతున్నదని, దేశ పునర్నిర్మాణం ప్రారంభమైనదని అన్నారని రేడియో పాకిస్తాన్ ప్రసారం చేసింది.

పాకిస్తానులో సైనిక ప్రభుత్వం తెచ్చిపెట్టిన వలయాన్నుంచి బయటపడ్డానికి ఇంకా చేయవలసింది ఎంతో ఉన్నదని, ఇందులో విజయం తప్పదన్న నమ్మకం తమకు ఉన్నదని ఆయన అన్నారు.

భాయిదేఅజాం జిన్నా, ఆశయాలను, లక్ష్యాలను అనుసరించవలసిందని శ్రీ భుట్టో ఈ సందర్భములో పాకిస్తాన్ ప్రజలను కోరారు.

భుట్టోకు చౌఎన్—లై సందేశం

హాంకాంగ్, మార్చి 24 : కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్‌నూ, జమ్మూ కాశ్మీర్ ప్రజలనూ గట్టిగా బలపరుస్తున్నదని చైనా ప్రధాని చౌ ఎన్—లై పాకిస్తానీ అధ్యక్షుడు శ్రీ భుట్టోకు తెలియజేశారని పసచైనా వార్తాసంస్థ మొన్న వెల్లడించింది.

మార్చి 23వ తేదీన రాసిన పాకిస్తానీయ దినోత్సవం సందర్భంగా పాక్ వాయుకానికి బుధవారంనాడు పంపిన ఒక సందేశంలో శ్రీ చౌ ఉభయ దేశాల ప్రజల మధ్య రివాజుగా వస్తున్న స్నేహ సంబంధాలను గురించి ప్రస్తావించారు.

విదేశీ దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన కాలంలో పాకిస్తానుకు వివిధ దేశాల సానుభూతి, మద్దతు లభించిందని శ్రీ చౌ తమ సందేశంలో అన్నారు.

స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాధికారాన్ని పరిరక్షించుకోవటానికి న్యాయమైన పోరాటం సాగించిన పాకిస్తానీ ప్రభుత్వాన్నీ, ప్రజలనూ స్వయం నిర్ణాయక హక్కుకై పోరాటం సాగిస్తున్న జమ్మూ కాశ్మీర్ ప్రజలనూ చైనా ప్రభుత్వం బలపరుస్తున్నదని శ్రీ చౌ తమ సందేశంలో పేర్కొన్నారు.

త్వరలో భారత్‌కు భుట్టో ప్రయాణం

కరాచీ, మార్చి 24 : పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో త్వరలో భారత్‌ను సందర్శించనున్నారు.

లాహోరులో మొన్న తమను కలుసుకొన్న పాక్ యుద్ధ ఖైదీల భార్యలతో మాట్లాడుతూ శ్రీ భుట్టో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు.

ఇటీవల మాస్కో వెళ్లినప్పుడు, ఆ తరువాత బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ అలెక్స్ డగ్లస్‌హోం తమను కలుసుకున్నప్పుడు 93 వేల మందికి పైగా గల ఈ పాక్ యుద్ధ ఖైదీలను పాకిస్తానుకు తిరిగి తెచ్చే విషయమై మంతనాలు జరిపి ఉన్నారని శ్రీ భుట్టో అన్నారు.

యుద్ధ ఖైదీలను తిరిగి తీసుకురావడానికే తన అధికారంలో చేయగలిగిందంతా చేస్తున్నానని, అయితే 'మనల్ని ఒత్తిడి తేవడానికి భారత్ ఈ యుద్ధ ఖైదీల సమస్యను వినియోగిస్తున్నది' అని శ్రీ భుట్టో అన్నారు.

సింధురాష్ట్రంలో 7గురు భారతీయుల నిర్బంధం

వేగు, విధ్వంసక చర్యల నిమిత్తం పంపబడ్డ ఏజంట్లని ఆరోపణ

రావల్పిండి, మార్చి 24 : సింధురాష్ట్రంలోని తార్‌పార్‌కర్ జిల్లాలో నిన్న 7గురు భారతీయులు అరెస్టు చేయబడ్డారని పాకిస్తాన్ అసోసియేటెడ్ వార్తాసంస్థ ప్రకటించింది. గూఢచారి చర్యలు, విధ్వంసక చర్యలూ సాగించే నిమిత్తము పంపబడిన ఏజెంట్లు వీరని ఈ వార్తాసంస్థ ఆరోపించింది.

బెంగాల్ ఇప్పుడు అధికంగా వెలుగు నిచ్చును...

బెంగాల్

ఫ్లూరసెంట్ ట్యూబ్ లాంపులు

లాంపుల పరిశ్రమలో ప్రప్రథమములచే తయారైన శ్రేష్ఠమైన లాంపు

బెంగాల్ ట్యూబ్ తప్పకుండా అలంకరించి మీ గృహము యెంత ప్రకాశవంతంగా వుంటుందో చూడండి

ఇది చాలా పొదుపైనదికూడా!

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

జి. ఏ. పరశురామ్ & కంపెనీ

లకిడికా పూల్, హైదరాబాద్-4 ఏ.పి.

Chari

వజ్రాలు
వజ్రాలు
వజ్రాలు
బంగారు నగలు
బంగారు నగలు
బంగారు నగలు
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి

వీకమ్‌సీ జ్యూయలర్స్

■ 112, నేతాజీ రోడ్, మద్రాసు-1 ఫోన్ : 81406

■ 123, మౌంట్ రోడ్, మద్రాసు-6 ఫోన్ : 88242



అమృతాంజనం

చప్పున పోగొడుతుంది!

తలనొప్పి, జలుబులు, వెలుకులు, కండరాలనొప్పి— వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. దారాగా ఉన్న బోలుమీద అమృతాంజనం రాయండి వెంటనే సుఖం ఇస్తుంది. 75 వంవత్సరాలపైగా ఇంటింటి పేరుపై వెలుగులీంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక పీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాలేపే పెద్ద పీసాలలోనూ చిన్న డబ్బాల లోనూ కొనబడుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

AM-3984

ధారాళంగా నీటి పారుదలకు

పియస్‌జీ



పియస్‌జీ మోటారు పంపు సెట్టు

పియస్‌జీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్

కోయంబత్తూరు 4 సౌత్ ఇండియా

VSKPS6422

ఉక్కు రంగములో కూడ కాలముతో పాటే ప్రగతి



ఖడ్గమును చేయుటనుండి 'విజయంత' టాంకును తయారుచేయుట వరకు జనులు ఎంతో ముందడుగు వేసేరు. వాటితోపాటే, స్టీలు రంగము కూడ ప్రగతి చెందింది.

పూర్వ కాలపు పద్ధతి ప్రకారము, మరి పరకలు కరిగించబడి ఇనుము తయారుచేయబడేది. నేడు, ఆధునిక విజ్ఞానపు హెచ్చు నైపుణ్యముతో ప్రత్యేకావసరములకు తగిన ప్రత్యేకమైన ఉక్కులు తయారుచేయబడుతున్నాయి.

విమానములకు—క్రోమ్ మోలిబ్డెనమ్ ఉక్కు, మంటగుండు దూరవి కవచముల తయారుకు—హై స్పీడ్ ఉక్కు, పంటెనలకు—హై టెన్‌సైల్ ఉక్కు.

84 ఏళ్ల క్రితము మా మొట్టమొదటి పెద్ద కొలిమిలో రగిలిన నిప్పు, రంగులు మారి ఆకారము మారి ఘనమైన ప్రగతి మార్గములో ఎల్లప్పుడూ ఆధారముగా ఉంటోంది.

టాటా స్టీల్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 75667 & 75226

ఇండియా టుబాకో కంపెనీ లిమిటెడ్

ఈ క్రింద విమర్శించిన తమ బ్రాండ్ల సిగరెట్లు, మరియు స్మోకింగ్ పొగాకుల తాలూకు గరిష్ట చిల్లర ధరల వివరములను ప్రకటించుచున్నారు:

సిగరెట్లు:

	నెంబర్లు	రూ—పై.
ఇండియా కింగ్స్ ఫిల్టర్ టిప్డ్	20's	6—00
విల్స్ గోల్డ్ ఫ్లేక్	20's	3—40
విల్స్ గోల్డ్ ఫ్లేక్	10's	1—70
విల్స్ గోల్డ్ ఫ్లేక్ ఎవ్ టి కింగ్స్	20's	3—40
విల్స్ గోల్డ్ ఫ్లేక్ ఎవ్ టి కింగ్స్	10's	1—70
కాన్‌స్టన్ మీడియం	10's	1—35
విల్స్ ఫిల్టర్ కింగ్స్	20's	2—70
విల్స్ ఫిల్టర్ కింగ్స్	10's	1—35
విల్స్ ఫిల్టర్ టిప్డ్	20's	2—40
విల్స్ ఫిల్టర్ టిప్డ్	10's	1—20
విల్స్ ఫ్లేక్ ఫిల్టర్ టిప్డ్	10's	0—80
విల్స్ నేవీ కట్	10's	0—80
ఎంబసీ ఫిల్టర్ టిప్డ్	20's	1—56
ఎంబసీ ఫిల్టర్ టిప్డ్	10's	0—78
బర్క్లీ	10's	0—75
సెజర్సు	10's	0—75
బ్రిస్టల్ ఫిల్టర్ టిప్డ్	20's	1—50
బ్రిస్టల్ ఫిల్టర్ టిప్డ్	10's	0—75
కాన్‌స్టన్ మేగ్నమ్	10's	0—75
సిమ్లా ఫిల్టర్ టిప్డ్	20's	1—40
సిమ్లా ఫిల్టర్ టిప్డ్	10's	0—70
విల్స్ 99	10's	0—60
ఎంబసీ	10's	0—60
బెల్స్	10's	0—60
ప్లేయర్స్ నేవీ బ్లూ	10's	0—50
హనీడ్యూ	10's	0—50
అక్టర్‌షా	10's	0—40
జోర్స్ ఎలిపెంట్	10's	0—45
జోర్స్ స్పెషల్స్	10's	0—40
పాసింగ్ షో టిప్డ్	10's	0—40
స్టార్	10's	0—40
రెడ్ అండ్	10's	0—40
బెలిగ్రాఫ్	10's	0—35
పాపరిస్ గోల్డ్ ఫ్లాక్	10's	0—35
పాసింగ్ షో ఫ్లైయింగ్	10's	0—35
పెడ్రో	10's	0—30
మాటూర్	10's	0—30
టైగర్	10's	0—30
రెడ్ బర్డ్ ఫ్లైయింగ్	10's	0—30
క్యాప్	10's	0—30

టు బా కో లు (ఫ్లేక్)

కాన్‌స్టన్ నేవీకట్ మీడియం	50 gm.	5—00
కాన్‌స్టన్ నేవీ కట్ మీడియం ఫైన్	50 gm.	5—00
కాన్‌స్టన్ నేవీ కట్ మీడియం	20 gm.	2—00
విల్స్ నేవీకట్	50 gm.	3—00
విల్స్ నేవీ కట్	20 gm.	1—30
విల్స్ నేవీకట్ ఫైన్ కట్	50 gm.	3—00

టు బా కో లు (మిక్శ్చర్లు)

బ్లాక్ ప్రిన్స్	25 gm.	0—70

ఈ ధరలన్నియు అమలునందున్న స్థానిక పన్నులకు లోబడి ఉండును.

EDUCATIONAL

ఎం. బి. బి. ఎస్. (ఎ.ఎఫ్.ఎం.సి.—పూనా)—(సి.ఎం.సి.—వెల్లూరు)—(పెయింట్ జాబ్స్—బెంగుళూరు) — (బ్రదర్—పాండిచ్చేరి) ఎంట్రెన్స్ పరీక్షలు. చక్కని పోస్టల్ ట్యూషన్ — ఒక్కొక్కదానికి ప్రాస్పెక్టస్ రు. 3, వివరములకు: I. A. S. కోచింగ్ కంబైన్డ్, 28-ఏ, విజేబి రోడ్, మద్రాసు—34.

"26th Draw"

Rajasthan STATE LOTTERIES

రోజువారీ డ్రా ఫలితములు

డ్రా తేది: 21—3—1972

1 వ బహుమతి రు. 3,000/—
E 201638

రు. 500 వంతున 4 బహుమతులు

A 424737 B 473001
C 487375 D 284355

ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున కన్సోలేషన్ ప్రైజులుగలవు.

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు

ప్రకటన

నా అల్లుడైన తిరుపతి గ్రామంలో త్యాగరాజ నగరులో వుండే శ్రీనివాస నరసింహ్మా దీక్షతులు అనువడు దుర్మార్గుల సహవాసమునకు లోబడి తన తాలూకు స్వార్థాత్మముగా నున్న Joint family అస్తిగా నున్న వుండే అస్తిని నామకార్థముగా మోసవిధముగా తన అక్రమ ఉపయోగార్థమై తన స్నేహితుల పేర్లనున్ను మరి యితరుల పేర్లనున్ను అమ్మి వలయునని ప్రయత్నములు చేయుచున్నాడు. అట్లు అమ్మిన అతని సైనరు కుమారులైన కృష్ణస్వామి దీక్షతులున్ను వెంకట వాసదేవ దీక్షితులున్ను ఎంత మాత్రము Bind చేయరుదు. నరసింహ దీక్షతులు వారు అమ్ముటకు ఎలాటి అవసరము లేదు. కావ యూహ న్మందిని కోరడమేమనగా పై కనిన నరసింహ దీక్షతులువద్ద ఎలాటి విక్రయములు వగైరాలు చేసుకొనిన అవి పైకనిన పైనరు పిల్లలనుగానీ అతని భార్య పద్మావతమ్మ భరణముగానీ యింత మాత్రము Bind చేయరుదు అని తెలియజేయడమైనది.

అర్చకం కృష్ణమాచార్యులు,

Grand father of Krishna swami Deekshathulu and Venkata vasudeva Deekshathulu, sons of Sreenivasa Narasimha Deekshathulu, చదువు. పుంగనూరు తాలూకా.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేచనముతో చికిత్సను పొందండి — శస్త్రచికిత్స అవసరములేదు!

Bensons-2141-TEL

మధ్యప్రదేశ్‌లో 11 మంది మంత్రులతో కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం

భోపాల్, మార్చి 24 : నలుగురు మంత్రులతో మధ్యప్రదేశ్ నూతన మంత్రివర్గం శ్రీ గోవింద్ నాయకత్వంలో నిన్న ప్రమాణ స్వీకారం చేసింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. సిద్ధు ఆ మంత్రులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం రాజ భవన్‌లో జరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ గోవిందుడు, తక్కిన అయిదవ మంత్రులచేత గవర్నరు మరియు స్వీకార ప్రమాణము, రహస్యగోప్య ప్రమాణాలు చేయించారు.

ఈ మంత్రివర్గంలో ముఖ్యమంత్రి శ్రీగోవిందుడు కాక మరో నల్గురు క్యాబినెట్ హోదా గల మంత్రులు, ఐదుగురు సహాయమంత్రులు ఒక డిప్యూటీమంత్రి వున్నారు.

క్యాబినెట్ హోదా గల మంత్రులు శ్రీయుతులు ఎస్. ఎస్. ముక్రష్, మహంతరావు యూకే, చంద్రప్రతాప్ తివారీ, కిశోర్‌లాల్ శుక్లాలు.

సహాయమంత్రులు మిస్ విమలావర్మ, శ్రీయుతులు మొహమ్మద్ జకీర్‌ఖాన్, రణవిజయప్రతాప్‌సింగ్, డా. తుమాలాల్, అమీలక్‌ఛాజెడ్‌లు.

డిప్యూటీ మంత్రి శ్రీ ఉమ్రావ్‌సింగ్. శ్రీ చంద్రప్రతాప్‌తివారీ, శ్రీ రణ విజయ ప్రతాప్ సింగ్‌లు కొత్తవారు. ఇద్దరూ గూడా వింధ్య ప్రాంతానికి చెందిన వారు.

నేటి మంత్రివర్గంలోని తక్కిన సభ్యులు ఎప్పుడో ఒకప్పుడు ప్రభుత్వంలో పని చేసి వున్నవారే.

శ్రీ యూకే దీర్ఘకాలంగా మంత్రివర్గంలో వుంటున్నారు. శ్రీయుతులు ముక్రష్, కిశోరిలాల్‌శుక్లాలు పూర్వపు డి. పి. మిశ్రా మంత్రివర్గంలో పని చేసి వున్నారు.

